

# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 17, ఏప్రిల్ 2025

6 పేజీలు




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన

## షైనింగ్ స్టార్ 2025 అవార్డులను అందజేసిన నారా లోకేష్



కుప్పం ఏప్రిల్ 16 మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాలకు రెండు రాష్ట్ర అవార్డులు అందజేసిన విద్యామంత్రి నారా లోకేష్

ఇంటర్మీడి స్థాయిలో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్ 2025 పేరుతో రాష్ట్ర ఐటీ మరియు మానవుల మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ రాష్ట్రస్థాయి టాపర్ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టాపర్ విద్యార్థులకు బంగారు పథకాలు మరియు లాప్ టాప్ ల తో పాటు శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు.. రాష్ట్ర టాపర్లను మన రాష్ట్ర ప్రభుత్వ అంబాసిడర్లుగా మంత్రి కొనియాడారు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మున్ముందు వారి ఉన్నత చదువులకు ప్రభుత్వం సహాయపడుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మన కుప్పం లోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో ఇంటర్ లో ఓ ఏ గ్రూపుకు చెందిన విద్యార్థిని వి సుస్మిత (976/1000) సాధించి రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు టాపర్ గా నిలిచారు.

ఇదే కళాశాల కు చెందిన ఫిజియోథెరపీ గ్రూప్ కు చెందిన టి శ్రీనివాసులు (952) మార్కులు సాధించి రాష్ట్రంలోని మొదటి ర్యాంకు టాపర్ గా నిలిచారు.ఇద్దరి టాపర్లకు రాష్ట్ర ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఘనంగాసన్మానించారు.రాష్ట్రంలోని కుప్పంలోని ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో రెండు ఫస్ట్ ర్యాంకులు సాధించడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి సయ్యద్ మౌలా, ప్రిన్సిపల్ జ్యోతి స్వరన్, ఏజీఎంఓ జగదీష్ బాబు, అధ్యాపకులు ఫక్రుద్దీన్, రిజ్వానుల్లా భాషా, షహీన్ తాజ్, అనిల్,రోజా, అర్చన తదితరులు అభినందించారు..



### ముగిసిన చౌడేపల్లి గంగ జాతర.

చౌడేపల్లి ఏప్రిల్ 16 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లి లో రెండు రోజులుగా నిర్వహించిన నడివీధి గంగ జాతర బుధవారంతో ముగిసింది మంగళవారం రాత్రి చాకలి వీధిలో నిర్వహించిన నడివీధి గంగమ్మ వివాహ మహోత్సవం జాతరలో హైలెట్గా నిలిచింది కుమ్మరి వీధి నుంచి కళ్యాణ గంగమ్మ మీదుగా చాకలి వీధికి అమ్మవారిని తీసుకొచ్చిన తీరు భక్తులను అలరించింది వివిధ వేషధారణతో ఉన్న వ్యక్తులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఉదయం నుండి సాయంత్రం వరకు నడివీధి గంగమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించారు కర్ణాటక తమిళనాడులో నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో చౌడేపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ ఆధ్వర్యంలో ఎస్సై నాగేశ్వరరావు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

కేసు దర్యాప్తులలో ఆధునిక పరిజ్ఞానాన్ని

## ఉపయోగించుకొని కేసులను దర్యాప్తు చేయాలి

**రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో నెలవారీ “నేర సమీక్షా సమావేశం” నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు, ఐపిఎస్., గారు..**



రాయచోటి, ఏప్రిల్ 16 వ తేదీన బుధవారం నాడు రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని రాయచోటి అర్బన్, రాయచోటి రూరల్ పోలీసు స్టేషన్ల అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్., గారి అధ్యక్షతన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ “నేర సమీక్షా సమావేశం” నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఇటీవల సబ్ డివిజన్ పరిధిలో చోటుచేసుకున్న ముఖ్య నేర సంఘటనలు, వాటిపై చేపట్టిన విచారణలు, పరిష్కారాల పురోగతి తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది.

జిల్లా ఎస్పీ గారు ప్రతి ఒక్క పోలీసు అధికారిని ఉద్దేశించి, నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా మహిళల భద్రత, మైనర్లపై జరుగుతున్న అకృత్యాల నిరోధం, డ్రగ్స్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల వ్యాప్తి అడ్డుకోవడం, మైనర్లు వాహనాలు నడపకుండా కఠిన చర్యలు, రౌడీషీటర్ల పై నిఘా మరియు వారి కార్యకలాపాలను అణచివేయటం, ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి పనితీరును సమీక్షించడం అదేవిధంగా కేసు దర్యాప్తులలో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసులను దర్యాప్తు చేయాలని, కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం, సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా తప్పుడు ప్రచారాలు చేసే వారిని అరికట్టడం, సైబర్ క్రైమ్ నేరాలు తగ్గించడం వంటి పలు అంశాలపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

అలాగే, పోలీసు స్టేషన్ల పనితీరుపై పరిశీలన చేపట్టి, ప్రజలతో మరింత సమీపంగా ఉండే విధంగా ప్రజాసేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించి, న్యాయం కల్పించేందుకు పోలీసులందరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

సమావేశానికి హాజరైన పోలీసు అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాల స్థితిగతులు, పట్టుబడిన నిందితుల వివరాలు, విచారణ పురోగతి, నేర నివారణకు చేపట్టిన చర్యలపై ఎస్పీ గారికి వివరించారు.

సమిష్టి కృషి, సమన్వయంతో పనిచేసి సబ్ డివిజన్ పరిధిలో నేర నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి గారు, మదనపల్లి డీఎస్పీ ఎస్. మహేంద్ర, రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్, బి.వి.చలపతి, రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎన్.వరప్రసాద్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్, మద్రి తులసి రామ్, సుండుపల్లి, సంబేపల్లి, చిన్నమండెం, వీరబల్లి ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### గంగ జాతరలో సామాజిక సేవలు ప్రశంసనీయం

చల్లా బాబు. చౌడేపల్లి ఏప్రిల్ 16 మనం న్యూస్: చౌడేపల్లి నడివీధి గంగ జాతరలో యువతీ యువకులు నిర్వహిస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి బాబు అన్నారు తల్లి కోరిక మేరకు ఆమె మరణించిన తర్వాత సైతం ఆపకుండా ప్రతి గంగ జాతరకు తన ఇంటిపేరు భోజనాలను సార్ధకం చేసుకున్న భోజనాల రెడ్డి ప్రసాద్ జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాన్ని చల్లా బాబు ప్రారంభించారు అదేవిధంగా పలుచోట్ల మజ్జిగ పంపిణీ చేశారు యువతీ యువకులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం శుభ సూచకమన్నారు అనంతరం నడివీధి గంగమ్మను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రదీప్ రాజు పత్తి రాజు కార్తీక్ ప్రహ్లాద విద్యాసాగర్ లీలా కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సంకటహర చతుర్థి వ్రతంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





కాణిపాకం ఏప్రిల్ 16 మనం న్యూస్ కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో సంకటహర చతుర్థి వ్రతం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి ముగిసిన తర్వాత వచ్చే నాల్గోవ రోజు చవితి రోజున సంకటహర చతుర్థి వ్రతంను వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బుధవారం సాయంత్రం ఆస్థాన మండపంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ సంకటహర గణపతి వ్రతంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు పాల్గొన్నారు. వ్రతం అనంతరం ఆలయంలో విఘ్నేశ్వరుడికి నిర్వహించిన ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. తదనంతరం సంకటహర చతుర్థి వ్రతం సందర్భంగా ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సమూర్తుల పల్లకి సేవలో ఆయన పాల్గొన్నారు. సంకటహర చతుర్థి వ్రతం పురస్కరించుకొని కాణిపాకం దేవస్థానంలో సిద్ధి, బుద్ధి సమేత శ్రీ విఘ్నేశ్వరుడు బంగారురథంపై ఆశీనులై మాఢవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామి, అమ్మవార్లు విహరిస్తున్న బంగారురథంను స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ గారు స్వయంగా లాగారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ ఈవో పెంచుల కిషోర్ మరియు భక్తులు పాల్గొన్నారు.



### మారియమ్మన్ మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల..

గుడిపాల. ఏప్రిల్ 16 మనం న్యూస్ మండలంలోని గొల్లమడుగు గ్రామపంచాయతీ చింతగుంటూరు గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రామ దేవత మారియమ్మ దేవస్థానం నందు బుధవారం నిర్వహించిన మహా కుంభాభిషేక కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు ఆలయ పూజారులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో అమ్మవారి దర్శనం కల్పించారు అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మరియమ్మ ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవత ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు కూటమి ప్రభుత్వ నాయకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చిరుతను అటవీశాఖ అధికారులే చంపేశారు

**అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం**

**మృతి చెందిన చిరుత కడుపులో రెండు పిల్లలు .**

**మరో ఇరవై రోజుల్లో తల్లి కడుపునుండీ బయటికి రావాల్సి ఉంది.**

**తల్లి చిరుత మృతితో కడుపులోనే మృతి చెందిన చిరుత పిల్లలు .**





మదనపల్లి, ఏప్రిల్ 16,మనం న్యూస్: అవును నిజంగానే అటవీశాఖ అధికారులు చిరుతను చంపేశారు. సినిమాలు తీసే దర్శకుడిలా వ్యవహరించిన సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసులు వ్యవహారం చిరుత మృతికి ప్రధాన కారణం. ఎవరు ఏం చెయ్యాలో గంటల కొద్దీ సూచనలిస్తూనే చిరుత మృతికి కారణం అయ్యాడు. చిరుత చిక్కుకున్న ప్రదేశానికి సుమారు మూడు వందల అడుగులకు పైగా దూరంలో కూర్చుని తానెళ్లక ఇంకెవరిని వెళ్లనీయక చిరుత చచ్చేలా చేశాడు. కనీసం చిరుత బ్రతికుందో లేదో కూడా తెలియని పరిస్థితిలో గంటల సమయాన్ని వృధా చేశారు. గ్రామస్థులు దూరం నుండీ పంపు ద్వారా నీళ్లు పెడతామన్నారు, ఇద్దరు పాత్రికేయులు మాకేమైనా ఫర్వాలేదు కనీసం నీరు అందించనివ్వండి అని అడిగినా సబ్ డీఎఫ్ఓ ఒప్పుకోక పోవడంతో మూగజీవి ఎండవేడికి సొమ్మసిల్లి పడిపోయి చివరికి విలవిలలాడుతూ మృతి చెందింది, కాదు (చంపేశారు). చిరుతను కాపాడటానికి సరైన పరికరాలు లేవు, ధైర్యంగా ముందుకు వెళ్లే అధికారులు లేరు పైపెచ్చు మూగ జీవిని కాపాడాలనే ఉద్దేశం అసలే లేకపోవడంతో అందరూ చూస్తుండగానే కళ్ల ముందరే చిరుత మృతి చెంది పడి ఉండటంతో గ్రామస్థులు ఉద్వేగానికి లోనయ్యారు. తమ గొర్రెలు, ఆవులు తినేసిందన్న కోపాన్ని సైతం పక్కన పెట్టి చిరుతను కాపాడాలనే మానవత్వం గ్రామస్థుల్లో ఉన్నా వారికి అధికారులు అనుమతి నిరాకరించడంతో మానవత్వం లేని అధికారుల నిర్లక్ష్యానికి చిరుత పోరాడి ఓడి చనిపోయింది.మృతి చెందిన చిరుత కడుపులో రెండు పిల్లలు.మరో ఇరవై రోజుల్లో తల్లి కడుపునుండీ బయటికి రావాల్సి ఉంది.

తల్లి చిరుత మృతితో కడుపులోనే మృతి చెందిన రెండు చిరుత పిల్లలు.



### సినీ నటుడు సప్తగిరి ప్రసాద్ తల్లి చిట్టెమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని.

తిరుచానూరు, ఏప్రిల్ 16 (మనం న్యూస్) తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సినీ నటుడు సప్తగిరి ప్రసాద్ తల్లి చిట్టెమ్మ కర్మక్రియలకు హాజరైన చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని. చిట్టెమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ పురం మండలం

# నా సొంత మండలం.. అభివృద్ధియే నా ధ్యేయం..

**రాష్ట్ర విప్ గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్..**





ఎస్ఆర్ పురం ఏప్రిల్ 16( మనం న్యూస్).. ఎస్ఆర్ పురం మండలం తన సొంత మండలము అని అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తానని డాక్టర్ వి ఎం థామస్ అన్నారు ఈ సందర్భంగా బుధవారం కోలాటం ,బ్యాండ్ మేళాలతో ,క్రేన్ ద్వారా పెద్ద గజమాలతో ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ కు నిరంజన్ రెడ్డి స్వాగతం పలికారు. పండగ వాతావరణం నెలకొంది మండలంలోని 52 కనికాపురంలో 74 లక్షలతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్డు 52 కనికాపురం రోడ్డును ప్రారంభించారు. అనంతరం గత 40 సంవత్సరాలుగా ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అందుకే ఈ బీటీ రోడ్డును ప్రారంభించాము అని అన్నారు. అలాగే జిల్లాలోని ఎక్కువ నిధులతో ప్రజా సౌఖ్యార్థం సిసి రోడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. దాదాపు గంటసేపు పరిసరాల ప్రాంతాల వారి సమస్యలను విని పరిష్కార మార్గం చూపారు. జంగాలపల్లి తిరుపతి బస్సు సర్వీస్ ప్రతిరోజు ఉదయం సాయంత్రం రావాలని స్థానికులు కోరడంతో పుత్తూరు డిపో డిఎం తో ఫోన్ ద్వారా మాట్లాడించి పరిష్కార మార్గం ఏర్పాటు చేశారు ముస్లింల వివాహం కోసం షాది మహల్ మంజూరు చేయాలని ముస్లిం మహిళలు సోదరులు కోరడంతో కలెక్టర్ తో మాట్లాడి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా రోడ్డు వెడల్పు చేయాలని మహిళలు కోరడంతో వెంటనే స్పందించి ఆ రోడ్డును కూడా సిసి రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు,గంధమనేని రాజశేఖర్ నాయుడు, నిరంజన్ రెడ్డి, తహసిల్దార్ లోకనాథ పిల్లై ఎంపీడీవో మోహన్ మురళి, కార్వేటి నగర్ సిఐ హనుమంతప్ప ఎస్సై సుమన్ మండల స్థాయి అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆన్లైన్ ఆప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న

# నలుగురిని అరెస్ట్ చేసిన చిత్తూరు 2వ పట్టణ పోలీసులు

**ఒక్క క్లిక్‌తో ఓటమి ఆహ్వానం ఆన్లైన్ బెట్టింగ్‌కు బలికాకండి!"**

**చిన్నగానే మొదలవుతుంది, చివరికి అంతం చేస్తుంది - బెట్టింగ్ వ్యసనం!"**

**బెట్టింగ్ వలలో చిక్కుకోవద్దు... మీ ప్రాణాలను పోగొట్టుకోవద్దు...**

**"జీవితం చాలా విలువైనది... దాన్ని ఆన్లైన్ బెట్టింగ్‌లో పెట్టి కుటుంబాన్ని నాశనం చేసుకోవద్దు."**

**చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్.మణికంఠ చందోలు**

(చిత్తూరు,ఏప్రిల్16,మనం న్యూస్):-ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను నియంత్రించేందుకు చిత్తూరు జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.ఇప్పుడు సాంకేతికత అభివృద్ధితో పాటు మోసపూరిత చర్యలకు దారితీసే మార్గాలు కూడా విస్తృతమవుతున్నాయి. అందులో భాగంగా, ఇటీవలి కాలంలో యువతను ప్రభావితం చేస్తున్న ఓ ప్రధాన ముప్పు ు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్. క్రికెట్, క్రీడలు, లాటరీలు, కార్డ్ గేమ్స్ పేరిట నడుస్తున్న ఈ బెట్టింగ్ యాప్స్ కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలకు మార్గం అవుతున్నాయి. యువతను మానసికంగా, ఆర్థికంగా పాడుచేసే లేదా కొన్ని సార్లు ప్రాణాలు సైతం బలి తీసుకునే ఈ ఆన్లైన్ ఆటలపై చిత్తూరు జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు.ఇందులో బాగంగా మంగళవారం చిత్తూరు పట్టణములోని సంతపేట ప్రాంతంలో సాయంత్రం 07:30 గంటలకు చిత్తూరు పట్టణానికి చెందిన నలుగురు యువకులు %ఖూ% క్రికెట్ మ్యాచ్ పై బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, %ఖూ% ఆదేశాల మేరకు 2వ పట్టణ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య మరియు సిబ్బంది నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.48,000/- నగదు మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడమైనది. విచారణలో బాగంగా %ూ%1 - ఎం. రాజా ను విచారించగా ఇతను "%ఖుటుఎవ్ రాజూశీతీం%" అనే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్ ద్వారా భారీగా డబ్బులు నష్టపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. కొన్ని రోజుల క్రితం "%ఖుటుఎవ్ రాజూశీతీం%" అనే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్‌లో ఖాతా ఓపెన్ చేసి చిన్న మొత్తాలతో బెట్టింగ్‌లు పెట్టేవాడు. కొన్ని సందర్భాల్లో చిన్న లాభాలు వచ్చాయి. ఆ లాభాలను చూసి ఇంకా ఎక్కువ డబ్బులు పెట్టాలనే ఆశతో అతని భార్య బంగారు ఆభరణాలను కూడా బ్యాంకులో తాకట్టు పెట్టి బెట్టింగ్ యాప్‌లో డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అతనికి తెలిసిన స్నేహితుల వద్ద నుంచి కూడా లక్షల రూపాయల వరకు అప్పులు తీసుకుని వాటిని కూడా ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టి నష్టాల పాలయ్యాడు. గత వారం రోజులలోనే సుమారు ఐదు నుండి ఆరు లక్షల రూపాయల వరకు నష్టపోయానని తెలిపాడు.



దీనిపై జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ

"బెట్టింగ్ యాప్‌లు లాభాలు చూపించే మాయాజాలం మాత్రమే. ప్రజల కష్టార్జిత సంపదను మోసం చేసేలా తయారైనవి. ఈ యాప్‌లు పూర్తిగా చట్ట విరుద్ధమైనవి. ఎవ్వరూ వాటిలో పాల్గొనరాదు" అని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.

బెట్టింగ్ ద్వారా సంపాదన సాధ్యపడదని, ఇది ఒక అక్రమ కార్యకలాపం అని, ఇది కేవలం ఆర్థిక నష్టమే కాకుండా భవిష్యత్తును నాశనం చేసే విషం అని తెలిపారు. చాలా మంది యువకులు ఎటువైపు వెళ్లాలో తెలియకుండా అప్పుల ఊబిలో చిక్కుకుపోతున్నారని, ఈ బెట్టింగ్ ఆటల వలన ఆత్మహత్యలు, కుటుంబ విభేదాలు, నేర ప్రవృత్తి పెరుగుతున్నాయని తెలియజేసారు.ఈ ఘటనలన్నీ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు ఎలా ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయో స్పష్టంగా తెలియపరుస్తున్నాయి. యువతలో పెరుగుతున్న ఆకర్షణను అదుపు చేయాల్సిన అవసరం ఉంది. పోలీసులు స్కూల్స్ మరియు కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోలీసులతో పాటుగా తల్లిదండ్రులు కూడా ఈ బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు తమ వంతు కృషి చేయాలని ఎస్పీ గారు కోరారు.

ప్రజలకు సూచనలు:

1.సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా వచ్చే బెట్టింగ్ లింకులకు తగిన జాగ్రత్త తీసుకోండి.

2.ఎవరైనా బెట్టింగ్ చేయమంటూ డబ్బులు అడిగితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 లేదా చిత్తూరు పోలీస్ %ఔష్ఘఖజూజూ% నెంబర్ 9440900005 కు సమాచారం ఇవ్వండి.

3.సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి 1930 నేషనల్ హెల్ప్‌లైన్ నంబర్ లేదా %ఞఞ.ఎఎవతీఎతీఅవ.ప్రశీజ.అఅ% ని ఉపయోగించండి.

4.యువత, విద్యార్థులు ఈ యాప్‌ల వలన మానసికంగా బలహీనపడడమే కాకుండా కొన్ని సార్లు ఆత్మహత్యలు చేసుకునే అవకాశమున్నందున తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

# వృతి నైపుణ్యంలో మహిళలు రాణించి ఆర్థికంగా బలపడాలి.

**కమిషనర్ ఎన్.మౌర్య**





మహిళలు వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో రాణించి, ఆర్థికంగా బలపడాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి లోని ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ (ఈ సి ఎల్) శ్రీకాళహస్తి పైప్స్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన బ్యూటీషియన్ కోర్సు ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంస్థ సమాజం పట్ల సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈసిఎల్ సంస్థ వారు తమ పరిసర ప్రాంతాల్లోని మహిళలకు వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేటి మహిళలు విద్యతో పాటు స్వయం సమృద్ధి మరియు ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. అందులో భాగంగా మహిళలు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు వంటివి నేర్చుకోవాలని అన్నారు. అప్పుడే ఆర్థికంగా ఎదుగుదల సాధిస్తారని అన్నారు. ప్రస్తుతం బ్యూటీషియన్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డిజిటల్ మీడియా ద్వారా మనం చేసే ఉత్పత్తులను విరివిగా ప్రచారం చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే వారి పిల్లలను మంచి విద్యతో పెంచి, మంచి రేపటి కోసం వారిని శక్తివంతం చేసే అవకాశం ఉందని అన్నారు. ప్రతి మహిళా ఖచ్చితంగా డిగ్రీ వరకైనా చదువుకోవాలని అన్నారు. కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ తమ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు వంటి వాటిలో మహిళలకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. పారిశ్రామిక వినియోగం కోసం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నుండి నీటిని తీసుకుంటున్నామని అన్నారు. దీని వలన ఈ ప్రాంతంలో భూగర్భ జల స్థాయిని పెంచడానికి, రైతుల వ్యవసాయానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. కంపెనీ జనరల్ మేనేజర్ దొరైరాజ్ మాట్లాడుతూ, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో జీవనోపాధిని, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కంపెనీ ఎదుగుదలతో పాటు ప్రజల ఎదుగుదల ముఖ్యం అనే ఒక నినాదంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అనంతరం తిరుపతి నగరపాలక సంస్థ నుండి కంపెనీ తీసుకుంటున్న మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్ పరిశీలించారు. తిరుపతి నుండి నీరు ఎలా వస్తున్నాయి, వాటిని తిరిగి ఇక్కడ ఎలా శుద్ధి చేస్తున్నారు చేస్తున్నారు, ఏ ఏ విభాగాలకు నీటిని ఎలా వినియోగిస్తున్నారు అనే విషయాలను విపులంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేసి, కంపెనీ ఆవరణంలో కమిషనర్ ఎన్.మౌర్య ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి ఓ ఓ రాజీవ్ ప్రకాశ్, మహిళలు పాల్గొన్నారు.







# "ప్రతి ఫిర్యాదును వ్యక్తిగతంగా పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపిస్తా.."

**"ఏ సమస్య ఐనా నా దృష్టికి తీసుకురండి.."**

**"బంగారుపాళ్యం గ్రీవెన్స్ డేలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.."**

బంగారుపాళ్యం ఏప్రిల్16. మనం న్యూస్ : పూతలపట్టు నియోజకవర్గం,బంగారుపాళ్యం మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి బంగారుపాళ్యం మండల ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. మంగళవారం బంగారుపాళ్యం మండల టిడిపి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి విచ్చేసిన "పూతలపట్టు శాసనసభ్యులు %ణతీ.ూతీఅ ఖుశ్రీఅుఎఅతీఅ వీబత్ఖుశ్రీఅవీశ్షుఅ% గారికి" మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అధికారులు, మండల నాయకులతో కలిసి గ్రీవెన్స్ డేలో పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా విని వారి వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వీటిలో కొన్నింటికి తక్షణ పరిష్కారం చూపించగా మరి కొన్నింటికి సంబంధిత అధికారులు పంపి వేంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. "ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే గ్రీవెన్స్ డే కార్యక్రమం గొప్ప వేదిక" అని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదను వ్యక్తిగతంగా పరిశీలించి వాటికి తక్షణ పరిష్కారం చూపించడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఏ సమస్య ఐనా ప్రజలు తన దృష్టికి తీసుకొస్తే వేంటనే పరిష్కారం చూపిస్తాన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో ప్రజలు గ్రీవెన్స్ డే కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల టిడిపి అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.







## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిస్టర్ ను నిలదీసిన ఎమ్మెల్యే



తొట్టంబేడు మనం న్యూస్ ఏప్రిల్ 16:నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ఓ రైతు తనకున్న పొలం మార్ట్ గేజ్ చేసి రద్దు కొరకు రూ.3600 రూపాయలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని గుమస్తాకు లంచం ఇచ్చి సుమారు 20 రోజులు కావస్తున్న మార్ట్ గేజ్ రద్దు చేయకపోగా మరింత లంచం కావాలని డిమాండ్ చేయడంతో నేరుగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఫోన్ చేసిన బాధితుడు ఫోన్ చేసిన 15 నిమిషాల వ్యవధిలోనే కార్యాలయం చేరుకొని సబ్ రిజిస్టర్ నీ నిలదీసి రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ ,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు అప్పటికప్పుడే చరవాణిలో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ..తమ ప్రభుత్వ పాలనలో అవినీతి అక్రమాలకు లంచగొండికి స్థానం లేదంటూ ఎమ్మెల్యే స్పష్టం.శ్రీకాళహస్తి పట్టణంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యే సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆకస్మిక తనికి కి ఎమ్మెల్యే కి కన్నీటితో కృతజ్ఞతలు తెలిపిన బాధిత రైతు.

## చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతులు స్వీకరణ



(చిత్తూరు,ఏప్రిల్16,మనం న్యూస్) : చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ గారి కార్యాలయం "ప్రజాదర్బార్ లో" బుధవారం "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం" నిర్వహించారు. నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 72 ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి సమస్యపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ లోకేశ్వరీ, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త శంకర్ మృతి.



శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 16,మనం న్యూస్. మండలం లోని విశాలక్ష్మి కాలనీ కి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త శంకర్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితా రెడ్డి లు శంకర్ భౌతిక కాయానికి నివాళులార్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వం.

**కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ బత్తైయ్య నాయుడు.**



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16,మనం న్యూస్: నేషనల్ హెరాల్ కేసులో మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ గారు రాహుల్ గాంధీ ల పేర్లతో ఎన్ఫోర్స్మెంట్ (ఈడి) డైరెక్టరేట్ ,చార్జ్ షీటు దాఖలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ బత్తైయ్య నాయుడు పేర్కొన్నారు. కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 25వ తేదీన ఢిల్లీ రౌస్ అవిన్యూ కోర్టులో ఛార్జ్ షీట్ పై విచారణ జరగనున్నదని తెలిపారు. గాంధీ, నెహ్రూ కుటుంబాలపై బిజెపి ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేయడం, తద్వారా పార్టీ నాయకులను వారిపై ఇన్కమ్ టాక్స్, ఈడి, సిబిఐ, తదితర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులను చేస్తూ దేశంలోని 10 కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నదని ధ్వజమెత్తారు. కనీసం పార్లమెంట్లో వాక్ బోర్డ్ మీద సవరణలు చేసి ప్రతిపక్షాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా ముస్లింల భావాలను దెబ్బతినేలా పార్లమెంటులో ఉభయసభలలో ఏకపక్షంగా ఆమోదం చేసుకున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ధిక్కరిస్తూ పోతున్నారని దీనికి ప్రజలు బుద్ధి చెప్పాలని లేకుంటే రాబోయే రోజులలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను కూడా రాజ్యాంగం నుంచి తొలగిస్తారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీని నాయకులను రూపు లేకుండా అనగా దొక్కాలనే ఉద్దేశంతో ఆర్ఎస్ఎస్, బిజెపి మోడీ గారి నాయకత్వంలో ముందుకు పోతున్నారన్నారు.ప్రజలు దీనిని అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

## మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి పై హాట్ కామెంట్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్..



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 16 (మనం న్యూస్)..ఎస్ఆర్ పురం మండలం లోని బుధవారం జంగాలపల్లి లో నూతనంగా 75 లక్షల నిధులతో బీటీ రోడ్డును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించారు..ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ గ్రామానికి 40 సంవత్సరాలుగా రోడ్డు లేక అవస్థలు పడుతున్న గ్రామస్తులు పిల్లలు స్కూల్కు వెళ్లడానికి ఎంత అవస్థ పడతారో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఈ నియోజకవర్గానికి రెండుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచారు.. మీకు ఈ జంగాలపల్లి రోడ్డు హల్లు కనిపించలేదా అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆరోపించారు.నారాయణస్వామి నీకు వయసు అయిపోయింది ఎక్కడైనా గుడి దగ్గర కూర్చొని ప్రసాదం తింటూ జీవితాన్ని గడిపేయండి అని తెలిపారు.నీవు అధికారంలో ఉన్నప్పుడు చెట్లు నరికే సంస్కృతి నేర్పించింది నువ్వే..బాలగంగానపల్లెలో 200 మామిడి చెట్లను వైసీపీ అధికారంలో చెట్లు నరికించావు. అయ్యా నారాయణస్వామి రా దమ్ముంటే డిబేట్లో కూర్చోసవాల్ చేశారు..వైసిపి అధికారంలో ఉన్నప్పుడు నువ్వు ఎర్రచందనం అక్రమ రవాణా ప్రోత్సహించలేదా..గంజాయి ప్రోత్సహించలేదా అని నారాయణస్వామిని గాటుగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ విమర్శించారు..మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒకరు భూమిని మరొకరికి తారుమారు చేసింది మీరు కదా అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆరోపించారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు కామసాని నిరంజన్ రెడ్డి, తెదేపా సీనియర్ నాయకుడు రాజశేఖర్ నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్, మాధవ నాయుడు, ఢిల్లీ, నాగరాజు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించండి.

**టిటిడి ఈఓ శ్యామల రావు ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.**



సత్యవేడు, ఏప్రిల్ 16,మనం న్యూస్: సత్యవేడు లో టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించాలని టీటీడీ ఈవో శ్యామల రావు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.బుధవారం మధ్యాహ్నం తిరుపతి టిటిడి అడ్మినిస్ట్రేటివ్ భవనం లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టిటిడి ఈఓ శ్యామలరావును కలసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించడంతో పాటు పది రోజుల క్రితం భూమిని జాయింట్ సర్వే కూడా చేశామన్నారు. టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తే తమ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిమూలం టిటిడి ఈఓ కు వివరించారు. అందుకు టిటిడి ఈఓ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వైభవంగా సంకటహర చతుర్థి వ్రతం

కాణిపాకం ఏప్రిల్ 16 మనం న్యూస్ శ్రీ స్వామి వారి దేవస్థానం ఆస్థాన మండపం నందు ఈరోజు సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ స్వామివారికి వైభవంగా ఉదయం మరియు సాయంత్రం సంకటహర గణపతి వ్రతం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీ పెంచల కిషోర్ గారు, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు , టెంపుల్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.





### తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతరను

# సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చు భక్తులకు తగినన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి: తిరుపతి ఎం.ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు**





తిరుపతిటౌన్, ఏప్రిల్ 16,మనం న్యూస్ : మే 6 తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేలా సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర కు అధిక స%శీ%ఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉన్నదున ఎలాంటి అసౌకర్యం, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వారికి మంచి అనుభూతి కలిగేలా దర్శన సౌకర్యం కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీ ఓ నంబర్ 9 మేరకు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడం, త్రాగు నీరు, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం తదితర అంశాలపై ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర ముగింపు రోజులలో భక్తుల రద్దీ ని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఆటంకం కలగకుండా, తోపులాటలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రముఖుల పర్యటనల వలన దర్శన కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా తగినట్లు దర్శన సౌకర్యం కల్పించాలని తెలిపారు.

తిరుపతి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ మే 6వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. సంబందిత అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకార్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జాతర సందర్భంగా భక్తులకు త్రాగు నీటి వసతి, తగినన్ని మౌలిక వతులు కల్పించాలని అన్నారు.

తిరుపతి నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ .. శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తగినన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**గంగమ్మ జాతర ఉత్సవములు వివరాలు**

మే 6 మంగళవారం చాటింపు, 7 వ తేదీ బుధవారం బైరాగి వేష%శీ%, 8 వ తేది గురువారం బండ వేష%శీ%, 9వ తేది శుక్రవారం తోటి వేష%శీ%, 10 వ తేది శనివారం దొర వేశ%శీ%, 11 వ తేదీ ఆదివారం మాతంగి వేషం, 12 వ తేది సోమవారం సున్నపు కుండలు, 13 వ తేది మంగళవారం గంగమ్మ జాతర సప్పరం, మే 14 వ తేది బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని అందుకు తగినట్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, అడిషనల్ ఎస్.పి లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ ఈ ఓ జయకుమార్, జిల్లా దేవదాయ శాఖ అధికారి వెంకట కృష్ణా రెడ్డి, జిల్లా అగ్ని మాపక అధికారి రామయ్య, సెట్విన్ సి ఈ ఓ మోహన్ కుమార్, మునిసిపల్ హెల్త్ ఆఫిసర్ యువ అన్వేష్ , విద్యుత్ శాఖ ఈ ఈ చంద్ర శేఖర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సంకట చతుర్దశిచవితిపూజ.



పీలేరు ఏప్రిల్ 16 మనం న్యూస్.: పీలేరు శ్రీఅభీష్టవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సంకట చతుర్దశిచవితిపూజలు వ్రతాలుభక్తిశ్రద్ధలతో జరిగాయి. బుధవారం సాయంత్రం స్వామివారికి అభిషేకం హాజరైన భక్తిలచే వ్రతాలు జరిపించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులచేశ్రీ వినాయక స్వామిఅష్టోత్తర శతనామావళి సుబ్రహ్మణ్యంస్వామి నామార్చన శ్రీ అయ్యప్ప స్వామిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించితీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయంలో జై వినాయక, జైశ్రీరామ్, గోవిందనామాలతో మారు మ్రోగింది.

%శి8:53రావీ, 4/16/2025రి% o91 99496 66368: మాజీమంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిగారికి వైయస్సార్ సిపి పార్టీ రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి బొప్పనతిలక్ బాబుఆత్మీయ పలకరింపు

మాజీ మంత్రి సీనియర్ వైసిపి నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి బొప్పన తిలక్ బాబు మంగళవారం తిరుపతిలోని ఆయన స్వగృహంలో సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ నూకతోటిరాజేష్ , మండల కన్వీనర్ దయాకర్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ%శీ%గా పలకరించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, భగవంతుని ఆసీసులతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అనంతరం రాష్ట్ర చేనేత విభాగ ప్రధానకార్యదర్శిగా ఎంపిక కావడంపై బొప్పన తిలక్ బాబు ను పెద్ద రెడ్డి అభినందిస్తూ, సత్కరించారు.

# 2రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం 16 వ ఫైనాన్స్ కమిషన్ జిల్లాకు రాక



16 వ ఫైనాన్స్ కమిషన్ తిరుపతి జిల్లా పర్యటన విధులు కేటాయించబడిన అధికారులు ఏర్పాట్లు పక్కాగా బాధ్యతగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్

తిరుపతి, ఏప్రిల్ 16: రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం 16 వ ఫైనాన్స్ కమిషన్ జిల్లాకు రానుందని, విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా చేపట్టాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు.

16వ ఆర్థిక కమిషన్ చైర్మన్ డా.అరవింద్ పనగారియా గారు, వారితో పాటు 15 మంది సభ్యులతో కూడిన 16వ ఆర్థిక కమిషన్ ఏప్రిల్ 17 న ఉదయం విజయవాడ నుండి బయలుదేరి 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 11.30 గంటలకు తాజ్ హోటల్ చేరుకొని మధ్యాహ్నం భోజన అనంతరం తాజ్ హోటల్ నుండి 2 గం.లకు బయల్దేరి తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని మధ్యాహ్నం 2.30 గంటల నుండి 3.15 గంటల వరకు గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 3.15 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్బన్ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైతారని, సాయంత్రం 4 గం.ల నుండి 4.45 గం.ల వరకు వాణిజ్య మరియు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమవుతారని తెలిపారు. అనంతరం తాజ్ హోటల్ చేరుకుని స్వల్ప విశ్రాంతి అనంతరం తిరుమలకు బయల్దేరి రాత్రి 7.30 గ.లకు అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేసి మరుసటి దినం 18 వ తేదీన ఉదయం శ్రీవారి దర్శనం అనంతరం ఉదయం 5.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి బయల్దేరి వెళ్లి అక్కడ అల్పాహారం అనంతరం 9గం.లకు ఢిల్లీ కి తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో కలెక్టర్ గారు జెసి శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న విమానాశ్రయానికి చేరుకునే 16 వ ఆర్థిక కమిషన్ చైర్మన్ గారికి, సభ్యులు, డెలిగేట్స్ కు రిసీవింగ్, ప్రోటోకాల్ అంశాలను జాగ్రత్తగా విధులు కేటాయించబడిన అధికారులు చేపట్టాలని సూచించారు. లైజన్ అధికారులు వారి సంబంధిత కమిషన్ సభ్యులతో ముందస్తుగా మాట్లాడి వాహనాలు, వసతి తదితర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. మీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. వివిధ శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా రానున్నారని సంబంధిత అధికారులందరూ అన్ని ఏర్పాట్లు పక్కాగా బాధ్యతగా చేపట్టాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కుంబాబిషేక మహోత్సవం లో గురజాల



(చిత్తూరు,ఏప్రిల్16,మనం న్యూస్):–చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బుధవారం ఉదయం గుడిపాల మండలం గొల్లమడుగు పంచాయతీ చింతగుంటూరు గ్రామంలోని శ్రీమరియమ్మ దేవస్థానం మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే గారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామస్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైన శ్రీ మాతమ్మ తల్లి ఆలయం



పీలేరు ఏప్రిల్ 16 మనం న్యూస్: పట్టణంలో తిరుపతిరోడ్డు బండ్లవంక కోటపల్లికివెళ్లే మార్గంలో శ్రీమాతమ్మతల్లి ఆలయంసర్వాంగ సుందరంగాతీర్చిదిద్దుకొని ఈనెల 21, 22, 23 తారీకుల్లో గణపతిపూజ, విగ్రహప్రతిష్టకలిశస్థాపన శిఖరస్థాపనహెూమాలు రక్షాబంధనలు విగ్రహప్రాణ ప్రతిష్ట, ఆకర్షణయంత్ర ప్రతిష్ట,ఉత్సవవిగ్రహాలు పట్టణపురవీధులలో ఊరేగింపుకార్యక్రమాలు మూడురోజులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రాలునడుమ శ్రీ మాతమ్మతల్లిఆలయం ప్రారంభోత్సవం జరుగుతుందనిఆలయ కమిటీసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ నిర్మాణానికిఆలయ అభివృద్ధికివిరాళాలు అందించిన ప్రతిఒక్కరూ ముఖ్యఅతిథిలేనని అన్నారు. మూడురోజుల కార్యక్రమాలుసాంస్కృతిక కార్యక్రమాలుఅన్న ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయానికి అందరూ ఆహ్వానితులేనని ఆలయ కమిటీ సభ్యులుఅన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో చోరీ





సత్యవేడు,ఏప్రిల్ 16,మనం న్యూస్. సత్యవేడు శ్రీ బాలనాగమ్మ ఆలయ ఆవరణంలో ఉన్నశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయ గ్రిల్ గేటును తలుపులను రోలుతో ఇనుప రాడ్ల తో పగలగొట్టి ఆలయంలోకి చొరబడి వెండి వస్తువులు, రాగి పిట్టలి, స్టీల్ సామాన్లు, పలు విలువైన వస్తువులు దొంగలించబడ్డాయని ఆర్యవైశ్య సంఘం సభ్యులు మీడియాకు తెలిపారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించామని పోలీసులు వచ్చి పూర్తిగా పరిశీలించి వివరాలు తీసుకువెళ్లారంటూ ఆర్యవైశ్య సంఘం వారు తెలిపారు.

## అమ్మవారి సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బి.వి. ఎల్.ఎన్. చక్రవర్తి





తిరుచానూరు, ఏప్రిల్ 16 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బి.వి. ఎల్.ఎన్. చక్రవర్తి బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ శ్రీవాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వేడుకగా ముత్యాలమ్మ జాతర.



(చిత్తూరు, ఏప్రిల్ 16 మనం న్యూస్) : గిరిజనుల హక్కులు చట్టాలపై గిరిజన ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్. భారతి పేర్కొన్నారు. బుధవారం గంగాధర్ నెల్లూరు మండలం, కలిజీవేడు పంచాయితీ, కె.నాశంపల్లి ఎస్టీ కాలనీ నందు జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఎస్. మూర్తి, గ్రామ సర్పంచ్ నీలావతి తో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన హక్కులు చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గిరిజనుల హక్కుల చట్టాలపై గిరిజన ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గిరిజనుల హక్కులను కాపాడేందుకు మరియు వారి సంక్షేమం కోసం, భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు.ముఖ్యమైన చట్టాలు పౌర హక్కుల రక్షణ చట్టం, అటవీ హక్కుల చట్టం, పంచాయతీ (స్థానీయం) చట్టం మరియు గిరిజన సంక్షేమ పథకాలు రాజ్యాంగంలో పొందుపరచడమైనదన్నారు. ఈ చట్టాలు గిరిజనుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను రక్షించడమే లక్ష్యంన్నారు.

### "ఎన్నికల హామీని మాటలా కాకుండా నమ్మకంగా

# నిలబెట్టున్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.."

**"రాగిమానుపెంటలో ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.. "**

**"ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన గెలుపు.."**









బంగారుపాలెం ఏప్రిల్ 16 మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని రాగి మాను పెంట గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్. మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్. కస్టర్ ఇంచార్జి ధరణి నాయుడు. జిల్లా టిడిపి సెక్రటరీ కోదండ యాదవ. స్థానిక సర్పంచి శ్రీహరి. వారి ఆధ్వర్యంలో తాగునీటి ట్యాంకులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ఇచ్చిన మాటను మాటలా కాకుండా బాధ్యతగా, ఆ మాటకు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు రూపం ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా విని స్పందించి కార్యరూపం దాల్చించిన ఆయనకు రాగిమానుపెంట గ్రామస్తులు నిండు మనస్సుతో కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, రాగిమానుపెంట గ్రామంలో బుధవారం ఉదయం బంగారుపాళ్యం మండల నాయకులతో కలిసి "పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్. 27 లక్షల 75 వేల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన వాటర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలతో మమేకమై వారితో ముచ్చటించి వారి సమస్యలను ఎంతో ఓపికగా విన్ని వేంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో రాగిమానుపెంటలో ఇంటింటి తిరిగి ప్రచారం చేస్తూ, ప్రజల సమస్యలు ప్రజా నేతగా శ్రద్ధగా విన్న మురళీమోహన్ గారు గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న త్రాగునీటి సమస్యను గుర్తించారు. ఆనాడే ప్రజలకు ఇచ్చిన హామీని ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇచ్చిన హామీని మాటలకే పరిమితం చేయకుండా సాకారం చేసే దిశగా ఆయన వేసిన అడుగులు ప్రజల సమస్యల పట్ల నిబద్ధతను తెలియజేస్తుంది. ఇప్పుడు అదే హామీ ఫలితమే రాగిమానుపెంట దళితవాడలో ఓవర్ హెడ్ ట్యాంక్ ను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా రాగిమానుపెంట దళితవాడ ప్రజలు మురళీమోహన్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. "ఎంతమంది వచ్చి మాటలు చెప్పారు. కానీ మాట నిలబెట్టుకున్నవారు ఒక్క మురళీమోహన్ గారే.!" అని వారు ఆనందం వ్యక్తం చేశారు."నీటి ట్యాంక్ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూశాం. ఈ రోజు ఆ స్వప్నం మురళీమోహన్ గారి వల్ల నిజమైంది " అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు ప్రసంగిస్తూ... ఎన్నికల సమయంలో ప్రతి గడపకు వచ్చి, మీ మాటలు విని, మీరు ఎదుర్కొంటున్న కష్టాలను చూసిన రోజును నేను మరిచిపోలేను" అన్నారు. గెలిచి వచ్చాక ఈ గ్రామానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని ఆనాడే నిర్ణయం తీసుకున్నా.. ఈ రోజు ఈ ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న సమయంలో నా మనసుకు ఆనందం కలిగిందన్నారు. ఇది సాధారణంగా కనిపించినా, ఇది మా మాటకు నిలువెత్తు గుర్తు.. మా వాగ్దానానికి నమ్మకం.. మా పాలన పట్ల మీకు ఉన్న నమ్మకానికి ప్రతిఫలం అని ఆయన పేర్కొన్నారు. మీ అందరి సహకారంతో %-% ఈ గ్రామానికి తాగునీరుకు అవసరం అయ్యే ఓవర్ హెడ్ ట్యాంక్ మాత్రమే కాదు, ఇంకా ఈ గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలు అన్ని మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నాయకుడిగా గెలవడమే కాదు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నిజమైన విజయము."

ఈరోజు మీరు చూపిస్తున్న ప్రేమ, అభిమానం, మీ ముఖాల్లో కనిపిస్తున్న సంతృప్తే నాకు నిజమైన నాకు గెలుపుగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు అనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు శ్రీధర్, బంగారుపాళ్యం మండల టిడిపి అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు మరియు యూనిట్ ఇంఛార్జ్ రామినేని బాలకృష్ణ నాయుడు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాక్షాదారాలతో సిద్ధం చర్చికు వస్తావా




**చంద్రగిరి ఎమ్మెల్యే నాని, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ సవాల్**

పది రోజులుగా టిటిడి ఎస్వీ గోశాలలో గోమరణాలపై వస్తున్న విమర్శలపై వాస్తవాలు వెల్లడించడానికి తాము పకడ్బందీగా సాక్షాదారాలతో సిద్ధంగా ఉన్నామని మీరు కూడా చర్చకు సిద్ధమా అని చంద్రగిరి ఎమ్మెల్యే నాని, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగ్ యాదవులు సవాల్ విసిరారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. టీటీడీని బ్రష్టు పట్టించే విధంగా చేస్తున్న విమర్శలు ఆరోపణలు మంచివి కాదన్నారు. కోట్లాదిమంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా మాజీ టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఇకనైనా మానుకోవాలని అన్నారు. విమర్శలుమాని స్వామివారి ప్రతిష్టకు సహకరించాలని వారు కోరారు. శ్రీవారి సొమ్ములు లూటీ జేసి ఇప్పుడు నీ తల వల్లించడం దేనికన్నారు. టీటీడీలో పనిచేస్తున్న ఉద్యోగులలో రెండు వేల మంది నిఘానేత్రాలుగా పనిచేస్తున్నారని చెబుతున్నారని అయితే ప్రపంచవ్యాప్తంగా 2000 కోట్ల మంది హిందువులు తమ నిఘా నేత్రాలతో మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాలు గమనిస్తున్నారని అన్నారు. టిడిపి ఎన్ డి ఏ ప్రభుత్వం అన్ని వర్గాల అన్ని కులాలకు చెందిన పార్టీ అని వైయస్సార్ పార్టీ అన్నారు. రెండు పర్యాయాలు టిడి బోర్డు చైర్మన్గా పనిచేసిన మీ హయాంలో ఎప్పుడెప్పుడు ఏమి సంగతులు జరిగాయో తెలియదా అని ప్రశ్నించారు. 2021 సంవత్సరంలో నవంబర్ 19, 20 తారీకులలో తుపాను వచ్చినప్పుడు గోశాలలో 75 నుంచి 80 గ్రాములు చనిపోయాయని గుర్తు చేసుకోమన్నారు. హరినాథ్ రెడ్డి పరిపాలన అధికారిగా పనిచేసినప్పుడు ఏ ఒక్క విషయంలోనూ రికార్డు మైంటైన్ చేయలేదని విమర్శించారు పురుగు పట్టిన దాన కాలం చెల్లిన మందులు వాడినాలకు కారణమయ్యారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అప్పుడు టీడీపీ చైర్మన్గా సుబ్బారెడ్డి ల్లే ఉన్నారని విజిలెన్స్ అధికారులు ఆ విషయాన్ని తెలిపిన పట్టించుకోవడం గుర్తు లేదా అన్నారు. భవిష్యత్తులో కూడా టీటీడీపై భయంకరమైన వాతావరణ సృష్టించేందుకు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారేమోనని అనుమానాలు ఉన్నాయి అన్నారు. తిరుమలలో కళ్యాణ కట్ట ఎదురుగా యాత్రికుల వసతి భవనంలో 29 మంది తట్టల వ్యాపారస్తులంటే వాటిని 151 మందికి ఇచ్చి 9 కోట్ల రూపాయలు పైచిలుకు కమిషన్ దండుకున్న సంగతి మర్చిపోయారా అని వారు నిలదీశారు. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో సివిల్ వర్కుల పేరుతో 1 600 కోట్ల రూపాయల లో కమిషన్ తీసుకున్న సంగతి మర్చిపోయారా అని వారు ప్రశ్నించారు. గతంలో వైసిపి పాలనలో టీటీడీలో జరిగిన కుంభకోణాలపై అక్రమాలపై అవినీతిపై సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వైసీపీ హయాంలో గోశాల లో ఘోరాలు పాలన హస్తవ్యస్తం

**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



శాంతిపురం మండలం ఏప్రిల్ 16 మనం న్యూస్: "మొగుడ్ని కొట్టి మొగసాలకి ఎక్కినట్లు", టీటీడీలో గత ప్రభుత్వంలో జరిగిన దారుణాలు ఎక్కడ కూటమి ప్రభుత్వం చేపట్టిన టీటీడీ సమూల ప్రక్షాళనలో బయటపడతాయనే భయంతో, ముందుగానే రోడ్డెక్కి కూటమిపై నిందలు వేస్తున్న వైసీపీ నేతల ప్రయత్నాల్లో భాగమే భూమన ఆరోపణలు వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ గోసంరక్షణ శాలల్లో జరిగిన ఘోరాలు అన్నీఇన్నీ కావు అని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. మీడియాతో మాట్లాడుతూ అప్పటి వైసిపి ప్రభుత్వం లో చనిపోయిన ఆవులు, దూడలను నిర్దాక్షణంగా చెత్తబుట్టల్లో పారేశారు. చాలాచోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ ఎత్తున అవినీతి చేసి పందికొక్కు మాదిరి బొక్కి తిన్నారు. గోవులకు నాసిరకం దాణా, కాలం చెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను తీసుకున్నారు. గోవులు మరణించిన ఆ లెక్కలు బయటకు రాకుండా తొక్కి పెట్టారు, ఈ అరాచకాలకు అప్పటి గోశాల డైరెక్టర్ హరినాథ్రెడ్డినే బాధ్యుడు...తన అక్రమాలు బయటపడతాయన్న ఉద్దేశంతో విజిలెన్సు అధికారులను గోశాలలోకి

రాకుండా ఇష్టానుసారం వ్యవహరించాడు. దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వంలో ఏప్రిల్, 2022 - జనవరి 2023 మధ్యన తిరుపతిలోని ఎస్వీ

గోశాల - 27, పలమనేరు 26, కమలయ్యగారిపల్లి 7 కేవలం 10 నెలల వ్యవధిలో 60 ఆవులు, దూడలను నిర్లక్ష్యంతో పొట్టనపెట్టుకున్నారు. గత ప్రభుత్వం హయంలో తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఆరోగ్యకరమైన ఆవులు సైతం, వసతులు లేమితో, సిబ్బంది నిర్లక్ష్యంతో, చికిత్స అందక ఎన్నో మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ఎప్పుడు తయారు చేశారు? గడువు ఎప్పటి వరకు ఉంది? అనే వివరాలు లేని నాణ్యతలోపపు దాణా విజిలెన్స్ అధికారుల కళ్ళ పడకుండా కుట్రలు చేశారు విరాళంగా వచ్చిన గోవుల రికార్డులు కూడా సరిగా నిర్వహించలేదు అప్పటి గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ ఏకైక ఎజెండా తిరుమల పవిత్రతను నాశనం చేయడం, హిందువుల మనోభావాలు దెబ్బతీసి సైకో ఆనందం పొందటం. టీటీడీలో గోవుల మరణాలపై వైసీపీ తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోంది. ఇది పూర్తిగా ఫేక్, ఫేక్ న్యూస్తో ప్రజల మనోభావాలను కించపరిచే ప్రయత్నం చేస్తోంది. ఈ ఫేక్ దుష్ప్రచారం వైసీపీ రాజకీయ నీచానికి చిహ్నం. విస్తుగొలిపే విజిలెన్సు నివేదిక ఏంటంటే

2021 జులై 22న విజిలెన్స్ నివేదిక ప్రకారం టీటీడీకి రూ. కోట్ల నష్టం వాటిల్లింది. 2023 ఏప్రిల్ 6న ఆవులకు నాచుపట్టిన నీరు, కుళ్లిన దాణా ఇచ్చినట్లు విజిలెన్స్ ధ్రువీకరించింది. 06-04-2023 నాటి విజిలెన్స్ నివేదిక ప్రకారం, దాణా పురుగులతో నిండిపోయి, దుర్వాసనతో బాగా తడిగా ఉన్నట్లు, మందులు, దాణా మరియు గడ్డి సేకరణకు సంబంధించి ఎలాంటి ప్రమాణాలు పాటించలేదని నివేదించింది. 2024 ఏప్రిల్ 1న కాలం చెల్లిన ఔషధాల వినియోగం బయటపడింది. నాణ్యత లేని దాణా, నిర్లక్ష్య నిర్వహణతో అనేక ఆవులు మరణించగా, వాటి సంఖ్యను తక్కువగా చూపారు. 'గుడికో గోమాత' కార్యక్రమంలో 196 గోవులను ఆలయాలకు ఇచ్చినా, వాటి సంరక్షణను పట్టించుకోలేదు. నిమ్మకూరు, నగరి, ఒంటిమిట్టలో టీటీడీ నిర్లక్ష్యంతో ఆవులు, లేగ దూడలు చనిపోయాయి. ఎస్వీ గోశాలలో అక్రమాలపై విజిలెన్స్ అధికారులను ఫొటోలు తీసుకోనివ్వకుండా డైరెక్టర్ హరినాథ్ రెడ్డి అడ్డుకున్నారు. కూటమి పాలనలో టీటీడీ గోశాలలకు పారదర్శకత - మూగజీవాల రక్షణకు చర్యలు చేపట్టారు. టీటీడీ గోశాలల్లో నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా మలుస్తున్న కూటమి ప్రభుత్వం. జగన్ హయాంలో మూగజీవాల పై జరిగిన దారుణాల పై విచారణ కొనసాగుతోంది. సాధారణంగా ప్రతినెల 15 ఆవులు అనారోగ్యం, వృద్ధాప్యం వల్ల చనిపోతే, 2024లో మొత్తం 179 ఆవులు మరణించాయి. 2025 జనవరి%-% మార్చి మధ్య 2,700 గోవుల్లో 43 మాత్రమే మృతి చెందాయి. దళారీ రాజకీయం ఆపాం- భక్తులకు నాణ్యమైన సేవలే మా లక్ష్యం. వైసీపీ హయాంలో తిరుమలలో దోచుకున్న 30,000 మంది దళారులను బ్లాక్ చేశాం. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో నాణ్యత లేని బియ్యం వాడేవారు %-% ఇప్పుడు కూటమి పాలనలో రుచికరమైన, నాణ్యమైన ప్రసాదం అందిస్తున్నారు. శ్రీవారికి సేంద్రియ పదార్థాలతో నైవేద్యాలు - రూ. 3 కోట్ల విలువైన పదార్థాలు విరాళంగా స్వీకరించి, రూ. 8 కోట్ల విలువైన పాస్ పుస్తకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ఎస్వీ గోశాలలో 59 దూడలు జన్మించాయి. గతంలో తిరుపతి గోసంరక్షణశాలలో రోజుకు 450 లీటర్ల పాల ఉత్పత్తి జరగ్గా, ఇప్పుడు అది 762 లీటర్లకు పెరిగింది. న్యాయబద్ధంగా నడుచుకుంటున్న కూటమి ప్రభుత్వం జగన్ రెడ్డి ముఠాకి సవాలు చేస్తోంది...దమ్ముంటే జేఎంఆర్, భూమన కరుణాకర్ రెడ్డి రేపు ఉదయం 10 గంటలకు స్వయంగా వచ్చి పరిశీలించవచ్చు అన్నారు.

# వైసీపీ హయాంలో గోశాల ఘోరాలు




**'వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ గోసంరక్షణ శాలల్లో జరిగిన ఘోరాలు అన్నీఇన్నీ కావు**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,**

**టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం**

**ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం**

కుప్పం ఏప్రిల్ 16 మనం న్యూస్:కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి ప్రభుత్వ హాయంలో టిటిడి ఘోర సంరక్షణలో జరిగిన ఘోరాలు అన్ని ఇన్ని కావని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారుచనిపోయిన ఆవులు, దూడలను నిర్దాక్షణంగా చెత్తబుట్టల్లో పారేశారు. చాలాచోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ ఎత్తున అవినీతి చేసి పందికొక్కు మాదిరి బొక్కి తిన్నారుగోవులకు నాసిరకం దాణా, కాలంచెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను తీసుకున్నారు. ఎప్పుడు తయారు చేశారు? గడువు ఎప్పటి వరకు ఉంది? అనే వివరాలు లేని నాణ్యతలోపపుదాణా విజిలెన్స్ అధికారుల కళ్ళ పడకుండా కుట్రలు చేశారువిరాళంగా వచ్చిన గోవుల రికార్డులు కూడా సరిగా నిర్వహించలేదు అప్పటి గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డిఅధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ ఏకైక ఎజెండా తిరుమల పవిత్రతను నాశనం చేయడం, హిందువుల మనోభావాలు దెబ్బతీసి సైకో ఆనందం పొందటం. టీటీడీలో గోవుల మరణాలపై వైసీపీ తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోంది. ఇది పూర్తిగా ఫేక్, ఫేక్ న్యూస్ ప్రజల మనోభావాలను కించపరిచే ప్రయత్నం చేస్తోంది. ఈ ఫేక్ దుష్ప్రచారం వైసీపీ రాజకీయ నీచానికి చిహ్నం. దళారులతో దందాజగన్ రెడ్డి పాలనలో టీటీడీ ఐటీ వ్యవస్థని భ్రష్టు పట్టించారు..భక్తులకు సేవలందించేందుకు, అంతర్గత పాలన సక్రమంగా నిర్వహించేందుకు కీలక విభాగంలో జనరల్ మేనేజర్ (జీఎం) పోస్టును వైసీపీ అనుకూల వర్గానికి అర్హత లేని వ్యక్తికి కట్టబెట్టారు. సామాన్య భక్తులకు దేవుడి దర్శనభాగ్యం కలగనీయకుండా చేసి బ్రోకర్లతో కలిసి దోచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఓ బ్రోకర్ ఒకే సేవను 50 సార్లు బుక్ చేసుకోగా, మరొకరు 200 సార్లు వసతి, ఎస్ఈడీ టిక్కెట్లు 500 సార్లు బుక్ చేసుకున్నారు. ఇలా టీటీడీని అడ్డగోలు సంపాదనకు అడ్డాగా మార్చుకున్నారు అప్పటి వైసీపీ పెద్ద పందికొక్కులు. పవన్ కళ్యాణ్ సతీమణి శ్రీమతి అన కొణిదెల తిరుమలకు వచ్చినప్పుడు డిక్లరేషన్ సంతకం చేశారు... జగన్ రెడ్డి ఒక్కసారైనా సంతకం చేశాడా? దీని బట్టే అర్ధం అవుతోంది హిందుమతంపై జగన్ రెడ్డికి ఉన్న విశ్వాసంజగన్ రెడ్డి పాలన సర్వం కల్తీ

బహిరగ మార్కెట్ లో రూ. 700 పలికేనెయ్యిని రూ. 320కే కల్తీ య కొనుగోలు చేసి స్వామివారికి కల్తీ నైవైద్యాలు పెట్టి పాపం చేశారు. కనీసం రూ. 80 లక్షలతో నాణ్యతను నిర్ధారించే పరికరాలు కొనలేని అసమర్థులను టీటీడీ పాలకమండలిలో నియమించింది జగన్ రెడ్డి ప్రభుత్వం. కిలో రూ. 600 కూడా చెయ్యని నాణ్యత లేని నెయ్యికి కిలో రూ. 2వేలు, కిలో రూ. 50 పలికే బియ్యం కిలో రూ. 90, కిలో రూ. 60 ఉన్న బెల్లం కిలో రూ. 120గా కొనుగోలు చేసి స్వామివారి డబ్బులు పక్కదారి పట్టించారు. స్వామివారికి సమర్పించే వస్తువులకు కనీసం పాస్ పుస్తకాలు ఇవ్వలేదు గత ప్రభుత్వం.

## ఎల్లంపల్లి ఎస్టీ కాలనీ భూ సమస్యలపై వినతి



శ్రీ కాళహస్తి రూరల్, ఏప్రిల్ 16,మనం న్యూస్. మండలంలోని ఎల్లంపల్లి ఎస్టిల భూ సమస్యలను పరిష్కరించాలని బుధవారం రెవెన్యూ అధికారులకు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి ఎం శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారు అభివృద్ధి కినోచుకోలేదన్నారు. నిరుపేదలైనటువంటి వారి భూములను బడా బాబులు భూ బకాసురులు వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యం చేసి వాళ్ళ అనుభవిస్తున్న భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కోన రంగారావు సిఫార్సు మేరకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని సిఫార్సు చేసిన ఆ సిఫార్సులన్నీ బుట్ట దాఖలు అయ్యాయని ఇకనైనా సంబంధిత అధికారులు నిరుపేదలైన వ్యవసాయ కార్మికుల సాగు చేస్తున్న భూములను ప్రభుత్వ అధికారులు కాపాడాలని కోరారు. కార్యక్రమంలో చంద్ర సుబ్రమణ్యం వెంకటమ్మ గోవిందయ్య రమణమ్మ గురవయ్య లలిత అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ శాని టేషన్ డ్రైవ్ కార్యక్రమం



వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 16 : చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీ యందు రోడ్డు పక్క చెత్త దిబ్బలు, పేడ దిబ్బలు లేకుండా చేసి ప్రతి గ్రామ పంచాయతీని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా వెదురుకుప్పం మండలంలోని అన్నీ గ్రామపంచాయతీలలో 15 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించబడుతో%శీ%ది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వెదురుకుప్పం గ్రామ పంచాయతీ పరిధిలోని వెదురుకుప్పం మరియు సి ఆర్ కండ్రిగ గ్రామాలలో రోడ్డు పక్కన చెత్తకుప్పలను, పేడ దిబ్బలను జేసీబీ మరియు ట్రాక్టర్ల ద్వారా తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంని వెదురుకుప్పం మండల అభివృద్ధి అధికారి ఎల్ పురుషోత్తం, సందర్శించి పారిశుధ్య నిర్వహణపై పలు సూచనలు చేయడము జరిగింది. మిగిలిన అన్ని గ్రామ పంచాయతీల్లో కూడా ఇదే విధంగా పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేయవలసిందిగా అంధరు సర్పంచ్ లు మరియు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోహర్, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అచ్యుత మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల షో రూమ్ ను ప్రారంభించిన వినుత కోటా.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16,మనం న్యూస్. సాయిబాబా గుడి సమీపంలో బుధవారం నూతనంగా ప్రారంభించిన ఎలక్ట్రికల్ 2 వీలర్ వాహనాల షో రూమ్ ను జనసేన ఇంచార్జి వినుత కోటా ప్రారంభించారు. అచ్యుత మోటార్స్ యజమానులు ప్రసాద్ , సుజయ్ లఆమెకు ఆహ్వానం పలికారు. షో రూమ్ ప్రారంభించిన అనంతరం ఆమె మొదటి వాహనం వారి మామయ్య కోసం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిక్ వాహనాలు షో రూం ప్రారంభించిన అచ్యుత మోటార్స్ యజమానులు ప్రసాద్ , సుజయ్ లకు శు భాకాంక్షలు తెలిపారు.

## బంకు వ్యారస్థులకు వసతులు కల్పించండి.




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16,మనం న్యూస్. ఏరియా హాస్పిటల్ కి ఎదురుగా పెట్టిన బొంకులకు వసతులు కల్పించాలని సిపిఐ నాయకులు కోరారు. శ్రీకాళహస్తి మార్కెట్ వద్ద ఉన్న బొంకులను తొలగించి శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఇవ్వడం జరిగింది. గత మూడు నెలలుగా కరెంటు వసతి లేదు నీటి వసతి లేదు సరి అయిన సదుపాయాలు లేక గత మూడు నెలలుగా ఎడారిలో బంకులు పెట్టినట్టు ఏ వ్యాపారానికి నోచుకోకుండా కష్టాలు పడుతున్న కూరగాయల మార్కెట్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు బుధవారం కార్మికులు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సెక్రటరీ జనామాల గురవయ్య పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత ఏఐటియుసి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ఏర్పాటుకు స్థలపరిశీలన



మనం న్యూస్ సదుం ఏప్రిల్ 16: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం బస్టాండ్ ఆవరణంలో భారత రాజ్యాంగనిర్మాత ప్రపంచం మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కవి గ్రహం ఏర్పాటుకు అనుమతి కావాలని గత బుధవారం ప్రజా వినతుల కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు రాజంపేట ఎంపీ వెంకట్ మిథున్ రెడ్డి కి విన్నవించడంతో స్పందించి వెంటనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు బుధవారం బస్టాండ్ సర్కిల్ ఆవరణంలో విగ్రహం ఏర్పాటుకు మాజీ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి స్థలం పరిశీలించారు ఈకార్యక్రమం కమిటీ ప్రెసిడెంట్ మల్లెల గిరి బాబు, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,కమిటీ సభ్యులు లోకనాధం, శ్రీరాములు, రామాంజలు,శరత్ మునిరామయ్య తదితరులు పాల్గొన్నారు



## అలిపిరి టోల్ గేట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ వి హర్షవర్ధన్ రాజు

తిరుపతి,ఏప్రిల్ 16,మనం న్యూస్:తిరుపతి లోని అలిపిరి టోల్ గేట్ ను టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ వి హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు మంగళవారం రోజున మహారాష్ట్రకు చెందిన అన్షుమన్ తరెజా అనే ఓ యూట్యూబర్ శ్రీవారి ఆలయం పై డ్రోన్ కెమెరా ఎగరవేసిన ఘటన కలకలం సృష్టించడంతో అలిపిరిలో భక్తులను తనిఖీ చేయు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలిపిరి టోల్ గేట్ లో స్కానర్ మానిటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి ఒక వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించాలని అనుమానంగా ఉన్న వస్తువులను సిబ్బంది వేంటనే ఆ వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని అప్రమత్తంగా ఉండాలని ఎస్.పి.ఎఫ్ సిబ్బంది మరియు విజిలెన్స్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే టోల్ గేట్ వద్ద తిరుమలకు వెళ్ళుతున్న భక్తుల వాహనాలు ఎలాంటి ఆలస్యం కాకుండా చూడాలని తిరుమలకు వెళుతున్న ద్విచక్ర వాహనాలు, కార్లులోని వస్తువులను సిబ్బంది ఎప్పటికప్పుడు చెకింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.అలిపిరి టోల్ గెట్ వద్ద విఐపి వాహనాలు, సామాన్య ప్రజల కార్లు వెళ్ళు మార్గంలతో పాటు ద్విచక్ర వాహనాలు వెళ్ళు మార్గాలను పరిశీంచి పలు సూచనలు చేశారు.

## డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**

కొర్లగుంట బైపాస్ రోడ్డులో ప్రజలు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 33 వ వార్డులోని స్కావెంజర్స్ కాలనీ, కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువల నిర్మాణం, రోడ్ల గుంతల పూడిక పనులను కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొర్లగుంట వద్ద డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఆప్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలసి పనులు వేగంగా పూర్తి చేయించాలని అన్నారు. స్కావెంజర్స్ కాలనిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నగరంలో చెత్తకుప్పలు లేకుండా నిత్యం శుభ్రం చేయాలని అన్నారు. దోమలు పెరగకుండా ప్రతిరోజూ పాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రాజు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## రామచంద్రపురం మండల అభివృద్ధికి సహకరించండి.. కె భక్తవత్సలం నాయుడు

**రామచంద్రపురం**





చంద్రగిరి నియోజకవర్గంలోని రామచంద్రపురం మండల అభివృద్ధికి సహకరించండి అంటూ రాష్ట్ర మంత్రులను కమ్మ కండ్రిగ గ్రామానికి కొడవకంటి భక్తవత్సలం నాయుడు కోరారు. బుధవారం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్ నారాయణరెడ్డి కె భక్తవత్సలం నాయుడు. సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని అనుపల్లె, కమ్మ కండ్రిగ గ్రామాలకు బసు సర్వీసులను కొనసాగించాలని మంత్రి రాంప్రసాద్రెడ్డిని కోరినట్లు ఆయన తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన కట్ట వద్ద ఉన్న జలకంఠేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, 108 అడుగుల ఆంజనేయ విగ్రహం ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశామన్నారు. స్థానిక శాసనసభ్యులు వెంకట మణి ప్రసాద్ ( నాని) చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని మంత్రి నారా లోకేష్ ను కోరినట్లు ఆయన తెలిపారు. మంత్రులు సానుకూలంగా స్పందించి చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపినట్లు ఆయన చెప్పారు.

## వైఎస్సార్ సిపి మండల ప్రధాన కార్యదర్శిగా కసా గోపాల్ యాదవ్

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి,పార్టీకి విధేయుడిగా పనిచేస్తా**

**మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు**



చంద్రగిరి ఏప్రిల్ 16 మనం న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్ సిపి వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు,చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశానుసారం చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం చంద్రగిరి మండల వైఎస్సార్ సిపి కార్యవర్గాన్ని 22 మందితో ప్రకటించారు.ఇదివరకే మండల పార్టీ అధ్యక్షుడిగా కొట్టాల చంద్రశేఖర్ రెడ్డిని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ రెడ్డి,కే సురేష్ యాదవ్, ఎన్ చంద్రశేఖర్ రెడ్డి ,నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా బాలకృష్ణ, మురగయ్య,కసా గోపాల్ యాదవ్, ఆర్ఎస్ మస్తాన్,లను నియమించారు. కార్యదర్శులు బి కే వినోద్, అంజాద్ భాష,మాతయ్య, మోహన్ నాయుడు,టి రాజ మునేంద్ర,సిద్ధిక్ భాష ,కార్యవర్గ సభ్యులుగా, గురవారెడ్డి,బద్వేల్ నాగరాజు,మునిరాజా,నాగభూషణం రెడ్డి,ఆనందయ్య,కృష్ణమూర్తి నాయుడు,శివకోటి,బాలాజీ,ఎన్ రాజయ్య,లను నియమించారు. మండల కార్యవర్గం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఎల్లవేళలా ముందుండి పనిచేస్తామని అన్నారు.పార్టీ ఏ కార్యక్రమం నిర్వహించిన తాము ముందుంటామని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వచ్చే ఎన్నికలలో వైయస్సార్ సిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ని గెలిపించు కుంటామని,మండల కార్యవర్గంలో నియమితులైన నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోషన్ పక్వాడా పై అంగన్వాడీలకు అవగాహన



కలికిరి ఏప్రిల్ 16 మనం న్యూస్ :ఐసిడిఎస్ వాల్మీకిపురం ప్రాజెక్టు పరిధిలోని కలికిరి మండలం సెక్టార్ పరిధిలోని దూదేకుల వారి పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా పై బుధవారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ రెడ్డి సర్తజ్ ఆధ్వర్యంలో అంగన్వాడీల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు బాలింతలు, పిల్లల తల్లులు హాజరయ్యారు.వ్యాధి నిరోధక టీకాలు గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లల సంరక్షణ గురించి వెయ్యి రోజుల కార్యాచరణను వారికి వివరించారు. దూదేకులపల్లి పురవీధుల్లో చిరుధాన్యాలు మరవద్దు ఆరోగ్యానికి అవి ముద్దు, మంచి ఆహారపు అలవాట్లు జాతి పురోగతికి మెట్లు, ముర్రుపాలు బిడ్డకు బలం, వ్యాధి నిరోధకతకు మూలం,తల్లి బిడ్డల ఆరోగ్యం దేశ పురోగతికి తార్కాణం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా, మహిళా పోలీస్ విష్ణు ప్రియ , ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామంలో ని అంగన్వాడీ టీచర్స్, తల్లులు పాల్గొన్నారు.

**కరుణాకర్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి..**

# టీటీడీ పై అవాస్తవ ప్రచారం సిగ్గుచేటు...?



**ఏపీ వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు సీ.ఆర్. రాజన్**

తిరుచానూరు, ఏప్రిల్ 16 (మనం న్యూస్) తిరుమల తిరుపతి దేవస్థానంపై టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అవాస్తవాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని, ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని ఏపీ వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ హితవు పలికారు. బుధవారం తిరుచానూరులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన టీటీడీని భ్రష్టు పట్టించిన ఘనత వైసీపీ కే దక్కుతుందని దుయ్యబట్టారు. టీటీడీకి సంబంధించిన గోశాలలో అనారోగ్యంతో పదుల సంఖ్యలో గోవులు మరణిస్తే, కరుణాకర్ రెడ్డి వందలాది గోవులు మరణించాయని గోబెల్స్ ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. నగరి, నిమ్మకూరు, ఒంటిమిట్ట ప్రాంతాలోని గోశాలలో గోవులు లేకపోయినప్పటికీ నిర్వహణ ఖర్చుల పేరుతో 1.78 కోట్లు రూపాయలు స్వాహా చేసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టీటీడీ పారదర్శకమైన పాలన అందిస్తుంటే కరుణాకర్ రెడ్డి తన శిష్యుడు హరనాథ్ రెడ్డిని కాపాడడానికి తెర వెనుక అవస్తావాలు ప్రచారం మొదలుపెట్టారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ సతీమణి తిరుమలకు వచ్చిన సమయంలో డిక్లరేషన్ పై సంతకాలు చేసి శ్రీవారిని దర్శించుకున్నారని, వైఎస్ జగన్ ఒక్కసారి కూడా డిక్లరేషన్ ఇవ్వని పాపాన పోలేదన్నారు. కరుణాకర్ రెడ్డి కూడా క్రైస్తవ మతంకు చెందిన వారని, ఆయన కూడా డిక్లరేషన్ పై సంతకం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కే.జయచంద్ర నాయుడు, బీసీ నేత బాలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంట్లో అసెంబ్లీ పద్దుల కమిటీ...







(చిత్తూరు,ఏప్రిల్16,మనం న్యూస్):-చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా ఏపీ అసెంబ్లీ పద్దుల కమిటీ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గృహానికి విచ్చేసింది. అధికారిక కార్యక్రమాలు అనంతరం.. బుధవారం సాయంత్రం కమిటీ చైర్మన్ జోగేశ్వరరావు, కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు భూమా అఖిల ప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకట రాజు, పార్థసారధి వాల్మీకి, పాసిం సునీల్ కుమార్,ఏలూరి సాంబ శివ రాజులు.. ఎమ్మెల్యే గృహానికి విచ్చేయగా.. ఎమ్మెల్యే, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.

**జిల్లా లో శాసనసభ అంచనాల కమిటీ సమావేశంలో**

# చర్చించిన అంశాలపై ప్రభుత్వానికి నివేదిస్తాం

**శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్**

**వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఏరియా ఆసుపత్రులు,సిహెచ్సి, పి హెచ్ సిలకు కేటాయించే నిధులను పెంచాలి : జిల్లా కలెక్టర్**





(చిత్తూరు, ఏప్రిల్ 16 మనం న్యూస్): జిల్లాలో శాసనసభ అంచనాల కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రభుత్వానికి నివేదిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ జోగేశ్వరరావు పేర్కొన్నారు.

బుధవారం శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ జోగేశ్వర రావు గారి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో శాసనసభ అంచనాల కమిటీ సభ్యులతో కలసి జిల్లా పరిషత్ సమావేశపు మందిరం నందు జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి కమిటీ సభ్యులు ఎం ఎల్ ఎ లు భూమా అఖిల ప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకట రాజు, పార్థసారధి వాల్మీకి, పాసిం సునీల్ కుమార్,ఏలూరి సాంబ శివ రావ్, ఎమ్మెల్సీ లు వరాహ వెంకట సూర్యనారాయణ రాజు, వరుదు కళ్యాణిలు కమిటీ సభ్యులతో పాటు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ... అంచనాల కమిటీ చిత్తూరు జిల్లాలో నిర్వహించిన సమావేశంలో భాగంగా సూచించిన అంశాలు అన్నింటిని అధికారులు తప్పక పాటించాలన్నారు. అంచనాల కమిటీ సమీక్షకు శాఖల వారీగా నివేదించే నివేదికలను పూర్తి సమాచారంతో కమిటీకి సమర్పించాలన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా పరిషత్ నిధులు కింద కేటాయించే నిధులలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఉద్యానవన శాఖ ద్వారా ఎక్కువగా మామిడి, టమాట, పూల సాగు కలదని ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ శాఖకు సంబంధించి ఏరియా ఆసుపత్రులు,సిహెచ్సిలు, పి హెచ్ సీలలో ప్రస్తుతం కేటాయిస్తున్న నిధులను పెంచాలని కలెక్టర్ కమిటీ దృష్టికి తీసుకుని వచ్చారు. పోక్సో కేసులకు సంబంధించి బాధితులకు అందించే నష్ట పరిహారం ను నియమ నిబంధనల మేరకు ఇవ్వడం జరుగుతున్నదని, బాధితులు ఎక్కువ మొత్తం లో నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారని తెలిపారు.

దీనితోపాటు మిషన్ వాత్సల్య కింద అందిస్తున్న నగదు మొత్తాన్ని పెంచాలని కోరారు. చైల్డ్ ప్రొటెక్షన్, బాలికా విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు.కమిటీ సభ్యులు పార్థసారథి వాల్మీకి మాట్లాడుతూ... జిల్లా పరిషత్ నిధుల కింద కేటాయించిన నిధులలో తాగునీటికి, విద్య మరియు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా ప్రజా సంక్షేమం ఏర్పడే దిశగా ఉంటుందన్నారు. పి ఆర్, ఆర్ డబ్ల్యు ఎస్, ఆర్ %డ% బి శాఖలకు సంబంధించి గతంలో కేటాయించిన పనులను నియోజకవర్గాల వారీగా మంజూరు చేసిన పనుల జాబితాను కమిటీకి సమర్పించాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న కేటాయింపులలో భాగంగా అధికారుల నుండి ఎటువంటి సూచనలు ఉన్న సభ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నదన్నారు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ.. అధికారులు సమీక్షకు సంబంధించి అందజేసిన నివేదికను పూర్తి సమాచారంతో కమిటీకి అందజేయాలని సూచించారు. గతంలో మంజూరు చేసిన పనులలో ఇంకనూ పనులను పూర్తి చేయకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి నిధుల కేటాయింపులో ప్రయారిటీ వారిగా నివేదిక ను అందజేయాలని తెలిపారు. భూమా అఖిలప్రియ మాట్లాడుతూ... గతంలో చేసిన పనులకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించాలని శాఖల వారీగా గణాంకలతో వివరాలు కాకుండా పథకాల వారిగా మంజూరైన నిధులు, ఖర్చు చేసిన నిధులకు సంబంధించి నివేదికను అందజేయాలని తలిపారు.

పాసిం సునీల్ కుమార్ మాట్లాడుతూ... వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు అయ్యే పథకాల కేటాయింపుల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన కేటాయింపులకు సంబంధించి నివేదికను అందజేయాలని తెలిపారు.నిమ్మక జయ కృష్ణ మాట్లాడుతూ... వ్యవసాయ రంగానికి సంబంధించి 2019-20 ఇప్పటి వరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని తెలిపారు. వరాహ వెంకట సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రులలో పాముకాటుకు మందుతో పాటు, కుక్క కాటుకు అవసరమైన మందులను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. వరుదు కళ్యాణి మాట్లాడుతూ... శాసనసభ అంచనాల కమిటీ సమీక్షలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన నిధులు ఖర్చు చేసిన అంశాలపై గత పది సంవత్సరాల కాల వ్యవధిలో సమీక్షించేందుకు అవకాశం కలదని తెలిపారు. ఫోక్సో కేసుల్లోని బాధితులకు వారి పిల్లల సంరక్షణ సంబంధిత అంశాలపై ఐసిడిఎస్ అధికారులను వివరణ కోరారు. కమిటీ సభ్యులు సూచించిన అంశాలు అన్నిటికి అధికారులు శాఖల వారీగా వివరించారు. సమీక్షలో భాగంగా జిల్లా పరిషత్,జిల్లా పంచాయతీ, పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యూ ఎస్,ఆర్ %డ% బి, వ్యవసాయ, ఉద్యాన,విద్యా ,వైద్య ఐసిడిఎస్ శాఖల సమీక్ష నిర్వహించారు

ఈ సమావేశం లో శాసనసభ అంచనాల కమిటీ డిప్యూటీ సెక్రటరీ ఎస్ రాజకుమార్, డి ఆర్ ఓ మోహన్ కుమార్, జిల్లా అధికారులు ఆర్%డ%బి, పిఆర్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ లు సత్యనారాయణ, చంద్ర శేఖర్ రెడ్డి,విజయ్ కుమార్,జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, డి ఈ ఓ వరలక్ష్మి,సమగ్ర శిక్ష ఏ పి సి వెంకటరమణ,డి ఆర్ డి ఏ పిడి శ్రీదేవి, వ్యవసాయ,ఉద్యాన, ఏపీఎంఐపి,పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, ఆరిఫ్, బాలసుబ్రమణ్యం,హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్,డిఎం %డ% హెచ్ ఓ డాక్టర్ సుధారాణి,డి సి హెచ్ ఎస్ పద్మాంజలి,జిల్లా సాంఘిక, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు చెన్నయ్య, చిన్నారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆనాటి సుగవాసి పాలన మళ్ళీ రావాలంటే



రాయచోటి ఏప్రిల్ 16 మనం న్యూస్: కార్యకర్తలకు గుర్తింపు %డ% పనులుసుగవాసి పాలకొండ్రాయుడు ఎమ్మెల్యే/ ఎంపీ / పార్టీ ఇంఛార్జి గా ఉన్నన్ని రోజులూ ఏ కార్యకర్త/ నాయకుడు అయినా పంచాయితీ ఆఫీస్ కు వెళ్లినా మున్సిపాలిటీ ఆఫీస్ కు వెళ్లినా తహసీల్దార్ ఆఫీస్ కు వెళ్లినా మండల పరిషత్ ఆఫీస్ కు వెళ్లినా కరెంట్ ఆఫీస్ కు వెళ్లినా తొంబై శాతం పనులు జరిగిపోయేవి కానీ 10% పనులు కోసం సుగవాసి పాలకొండ్రాయుడు దగ్గరికి ఆ కార్యకర్త / నాయకుడు వచ్చినప్పుడు స్వయంగా సుగవాసి పాలకొండ్రాయుడు ఫోన్ చేసి పనులు జరిగేలా చేయడం లేదా స్వయంగా ఆయా ఆఫీస్ కు వెళ్ళీ పనులు చేయించే వారు ఎలాంటి కోటరీలు ఉండేవి కావు.

కానీ కాలం మారింది తరం మారింది కొత్త నాయకత్వాలు వచ్చాయి కార్యకర్తలే కమిషన్ లు చెల్లించి నాయకుల దగ్గర పనులు చేయించుకునే పరిస్థితులు వచ్చాయి నాయకుల చుట్టూ కోటరీలు పుట్టుకొచ్చాయి.రక్షణజి

సుగవాసి పాలకొండ్రాయుడు ఎమ్మెల్యే/ ఎంపీ / పార్టీ ఇంఛార్జి గా ఉన్నన్ని రోజులూ కక్ష పూరిత రాజకీయాలు లేవు భౌతిక దాడులు లేవు కులాల కొట్లాటలు లేవు మతాల అల్లర్లు లేవు కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా కక్ష సాధింపులు, భౌతిక దాడులు కొట్లాటలు అల్లర్లు భయం భయంగా బ్రతకాల్సిన పరిస్థితులునాయకత్వం సుగవాసి పాలకొండ్రాయుడు ఎమ్మెల్యే/ ఎంపీ / పార్టీ ఇంఛార్జి గా ఉన్నన్ని రోజులూ సామాన్యులే నాయకులు అయ్యారు ముఖ్యంగా గ్రామాల్లో పేదలు నిజాయితీ కలిగిన వ్యక్తులు ముఖ్యంగా బహుజనులు మైనారిటీలు నాయకులుగా తీర్చిదిద్దబడ్డారు ఒకరంగా ఇప్పుడు ఉన్న చాలా మంది లీడర్లను రాజకీయాలకు పరిచయం చేసిందే సుగవాసి పాలకొండ్రాయుడు గారు

ప్రత్తుతం డబ్బులు ఉన్నోళ్లే రాజకీయనాయకులు దౌర్జన్యం చేసే వాళ్లే రాజకీయనాయకులు దందాలు చేసే వాళ్లే రాజకీయనాయకులు మళ్ళీ అలనాటి మంచి రోజులు రాయచోటి నియోజవర్గంలో ఉండాలంటే సుగవాసి పాలనకు పట్టం కట్టుకోవాల్సిందే మీతో సుగవాసి ప్రసాద్ బాబు ఉంటారు మీతో సుగవాసి ప్రసాద్ బాబు నడుస్తారు

2029 అసెంబ్లీ సాక్షి గా సుగవాసి ప్రసాద్ బాబు అనే నేను కోసం సైనికులుగా మారుదాం అక్షరమై నేనుంటా అంగబలమై నా పేద మరియు బహుజన మైనారిటీ బిడ్డలు ఉంటారు

## మునిసిపాలిటీ కి సంబంధించి కడాపిడి వికాస్ మరమ్మత్ పర్యటన



కుప్పం ఏప్రిల్ 16 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి రెండో వార్డ్ లో కడా పిడి .వికాస్ మర్మత్ పర్యటించారు ఈ పర్యటన భాగంగా రోడ్లు మరియు నీటి ట్యాంకర్లు నీటి పైపు లైన్లు కాలువలు వాటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది గ్రామ ప్రజలకు అలాగే ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగినది పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఆటలుస్థలం వంటివి పరిశీలించడం జరిగినది దాదాపు 30 లక్షలు రూపాయలు దాకా మంజూరు చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్ మరియు యూనిట్ ఇంచార్జి లు, కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ కు ఏసి వితరణ



తిరుపతి, ఏప్రిల్ 16 (మనం న్యూస్) తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ నందు పనిచేయుచున్న హెడ్ కానిస్టేబుల్, తిరుపతి జిల్లా పోలీస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ గౌరవ సలహాదారు అయిన జి. శంకర్ రెడ్డి తన పెద్ద కుమారుడైన చరణ్ రెడ్డి 25వ జన్మదిన సందర్భంగా బుధవారం తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ కు ఎయిర్ కండిషనర్ వితరణ ఇచ్చారు. ఈ సందర్భంగా చరణ్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సమస్యల కారణంగా స్టేషన్కు వచ్చేటువంటి మహిళలకు, విధులు నిర్వహించే సిబ్బందికి ఉపయోగపడే విధంగా సుమారు రూ.55000 విలువ కలిగిన టాటా వోల్టాస్ కంపెనీ రెండు టన్నుల కెపాసిటీ కలిగిన ఎయిర్ కండిషనర్ ను తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీలతకి అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ముక్కోటి తొండవాడ గుడి నందు అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అడ్మిన్ అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, మహిళా డిఎస్పి శ్రీలత, సీఐ తమీం అహ్మద్, ఎస్సైలు శివాజీ, దీపిక, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది చరణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

## చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్ గౌస్ బాషా....



చంద్రగిరి, ఏప్రిల్ 16 మనం న్యూస్ : చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్ గౌస్ బాషాను బుధవారం ప్రకటించారు . గౌస్ బాష తన రాజకీయ వార్డు నెంబరు నుండి ఎంపిటిసి గెలిచి తన రాజకీయం ప్రారంభించి ఓటమి ఎరగని నాయకుడిగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా మరియు చంద్రగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఆయన పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ అడుగుజాడల్లో నడిచి క్రమశిక్షణతో రాజకీయ ఓనమాలు ప్రారంభించామని ఆయన తెలిపారు. నన్ను గుర్తించి నాకు ఇచ్చిన పదవి మరింత బాధ్యత పెంచిందని, నాకు పదవికి సహకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు పులివర్తి సుధా రెడ్డి తనయుడు పులివర్తి వినీల్ మరియు మండల నాయకులు పల్లిలేని సుబ్రమణ్యం నాయుడు, సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, మొక్కల కుమార్ రాజా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## చట్టబద్ధమైన దత్తతను సద్వినియోగం చేసుకోండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్



తిరుపతిటౌన్, ఏప్రిల్16,మనం న్యూస్: ప్రతి బిడ్డకు రక్షిత బాల్యం అవసరం, అయినప్పటికీ కొందరు స్థిరమైన కుటుంబాన్ని కలిగి ఉండకుండా అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. క్షణిక ఆవేశములో చేసిన తప్పుల వలన కలిగిన పిల్లలను మరియు వదిలివేయబడిన పిల్లలను మరియు అనాథలను సంరక్షణ నిమిత్తము జువెనైల్ జస్టిస్ యాక్ట్ (బాలల న్యాయ చట్టం) 2015 ప్రకారము వారిని దత్తతకు అర్హులు గా గుర్తించి సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ ద్వారా నమోదు చేసుకొన్న పిల్లలు లేని తల్లి తండ్రులకు పిల్లలను చట్ట బద్ధముగా ఇవ్వటాన్ని దత్తత యొక్క ముఖ్య ఉదేశ్యము అని, చట్టబద్ధమైన దత్తతను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు.

మంగళ వారము మరియు బుధవారం ఇద్దరు పిల్లలను దత్తత ఇచ్చిన సందర్భములో కలెక్టర్ గారు మాట్లాడుతూ దత్తత అనేది అనాథలు అయిన పిల్లలకు ప్రేమగల మరియు వారికి అవసరము అయిన రక్షణ మరియు సంరక్షణ మరియు సురక్షితమైన వాతావరణములో పెరిగే అవకాశాన్ని అందిస్తుంది, సంరక్షణ మరియు పోషణను అందించగల కుటుంబాలతో వారిని అనుసంధానిస్తుంది అని, చట్టపరమైన దత్తత ప్రక్రియ నైతికంగా, పారదర్శకంగా ఉంటుందని మరియు ఎల్లప్పుడూ పిల్లల ఉత్తమ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. పిల్లలు లేని తల్లి తండ్రులు %ట్ప్రజూం://ఘతీఱ.ఱఎఎ.ద్రశీజ.అఅ% నందు నమోదు చేసుకొనవలెనని లేదా మహిళా పోలీస్ లను కానీ, అంగన్వాడీ కేంద్రాలలో కానీ మరియు బాలల సంరక్షణ సమితి, తిరుపతి వారిని సంప్రదించవలెనని వారు తెలిపారు.

## వైఎస్సార్ సిపి చంద్రగిరి మండల బిసి సెల్ అధ్యక్షులుగా శంకర్ యాదవ్



చంద్రగిరి ఏప్రిల్ 16 మనం న్యూస్: వైఎస్సార్ సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశం మేరకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశానుసారం చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్ సిపి ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం వైఎస్సార్ సిపి మండల అనుబంధ సంఘాలను ప్రకటించారు.చంద్రగిరి మండల వైఎస్సార్ సిపి బీసీ సెల్ అధ్యక్షుడిగా శానంభట్లకు చెందిన శంకర్ యాదవ్ ను నియమించారు. శంకర్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి,చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్ సిపి ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలపారు.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి,పార్టీకి విధేయుడుగా పని చేస్తానని శంకర్అన్నారు.

## చంద్రగిరి గోవింద ధామంకు రూ"3, 00,116/ లక్షల చెక్కును అందించిన....

### మాజీ ఉపాధ్యాయుడు పి రెడ్డిప్ప రెడ్డి



చంద్రగిరి, ఏప్రిల్ 16 మనం న్యూస్ : చంద్రగిరి మహా ప్రస్థానం (గోవిందధామం) కు రూ"3, 00,116/ లక్షల చెక్కును రిటైర్డ్ ఉపాధ్యాయుడు పి రెడ్డప్ప రెడ్డి కమిటీ సభ్యులకు బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగరాజు నాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారి ఓంకార్ పాల్గొన్నారు.

## రెజ్లింగ్ లో ముత్యాలమ్మ కు బంగారు పథకం

### జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ అభినందనలు



తిరుపతి ఏప్రిల్ 16 మనం న్యూస్ : రెజ్లింగ్ స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్ పోటీలలోనర్సింగ్ స్కూల్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని కే ముత్యాలమ్మ అండర్ 20 కేటగిరీలో బంగారు పథకం సాధించినందుకు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ అభినందించారు .బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు తిరుపతి వినాయక స్కూల్ నందు రెజ్లింగ్ పోటీలలో స్టేట్ లెవెల్ లో బంగారు పతకాన్ని సాధించిన ముత్యాలమ్మ అభినందన సభ ఏర్పాటు చేశారు . ఈనెల ఐదు ఆరు రాజమండ్రి ఎస్వీపిసీ కన్వెన్షన్ హాల్ నందు రెజ్లింగ్ స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్లో తిరుపతికి చెందిన శ్రీ వినాయక స్కూల్ ఆఫ్ నర్సింగ్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని కే ముత్యాలమ్మ అండర్ 20 కేటగిరీలో బంగారు పథకం సాధించి న సందర్భంగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి 22 వరకు రాజస్థాన్ రాష్ట్రంలో నీ కోటలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని ఆ పోటీల్లో తప్పకుండా పథకం సాధిస్తుందని తెలిపారు. రాజమండ్రి నందు జరిగిన రాష్ట్ర పోటీలలో తిరుపతి జిల్లాకి కేవలం ఉదయ్ కుమార్ కోచ్ శిక్షణలోనే 18 పథకాలు వచ్చాయని అన్నారు. రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకాన్ని గెలుపొందిన ముత్యాలమ్మ ను తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ దుశ్యాలు వాళ్ల కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక స్కూల్ ఆఫ్ నర్సింగ్ స్కూల్ కరస్పాండెంట్ ఏలియమ్మ జాన్, ట్యూటర్ ఏ గీత , తల్లిదండ్రులు కే. కే మల్లయ్య , రమణమ్మ మరియు కోచ్ బి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి అనే గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




తిరుపతిటౌన్,ఏప్రిల్ 16,మనం న్యూస్:వాట్సాప్ గవర్నెన్స్పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి అనే గోడ పత్రికను కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా %+ూఔ% అధికారి జి వి నారాయణ రెడ్డి మరియు %+ూఔ% డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పీ వి జగదీశ్ తో కలిసి ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ వినిగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 15 తేదీ నుండి ప్రతి ఇంటికి మనమిత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారుప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నెంబరు సేవ్ చేయించండి .రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలు కల్పిస్తున్నామని, మరో వారంలో రోజుల్లో ఈ సంఖ్య 250కి పెంచుతున్నామనమని, పక్షం రోజుల్లో 350 సేవలు అందించనున్నామన్నారు. రాబోయే రోజుల్లో దాదాపు 1000 రకాల సేవలను పౌరులకు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పౌరులకు కావాల్సిన ధృవపత్రాలు కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నామన్నారు. ఆధార్ అనుసంధానం, డిజీలాకర్ల ద్వారా తమ ధృవపత్రాలను ఏ కార్యాలయానికి వెళ్లకుండా కేవలం తమ ఫోనులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా ఇట్టే క్షణాల్లో పొందే సదుపాయం దీనిద్వారా కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ సర్టిఫికెట్ చట్టబద్ధమేనని అన్నారు. అధికారులు కూడా పౌరులు డిజిటల్ సర్టిఫికెట్లను చూపిస్తే మళ్లీ ఫిజికల్ సర్టిఫికెట్లు సమర్పించాలనే ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదన్నారు. పౌరుడు సమర్పించిన డిజిటల్ సర్టిఫికెట్ అసలైనదా కాదా అనేది క్యూఆర్ కోడ్ ద్వారా తనిఖీ చేస్తే ఇట్టే తెలిసిపోతుందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ పౌరులు పొందుపరిస్తే మళ్లీ అధికారులు ఫిజికల్ సర్టిఫికెట్ సమర్పించమని ఒత్తిడి చేయరాదని కోరారు.

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009కు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలావాడాలి, ఎలాఉపయోగించుకోవాలి అనే దానిపైన అవగాహన కల్పించాలన్నారు. సైబర్ మోసాలకు సంబంధించి ఎటువంటి అనుమానం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలన్నారు. మహిళలు, చిన్నారులు భద్రతకు సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నెంబర్తో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆపద సమయంలో పోలీస్ శాఖ సహాయ సహకారాలు పొందవచ్చు అని తెలిపారు.

## సంకటహార చతుర్థి వ్రతంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



కాణిపాకం ఏప్రిల్ 16 మనం న్యూస్ కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో సంకటహార చతుర్థి వ్రతం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి ముగిసిన తర్వాత వచ్చే నాల్గోవ రోజు చవితి రోజున సంకటహార చతుర్థి వ్రతంను వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బుధవారం సాయంత్రం ఆస్థాన మండపంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ సంకటహార గణపతి వ్రతంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు పాల్గొన్నారు. వ్రతం అనంతరం ఆలయంలో విఘ్నేశ్వరుడికి నిర్వహించిన ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. తదనంతరం సంకటహార చతుర్థి వ్రతం సందర్భంగా ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సమూర్తుల పల్లకి సేవలో ఆయన పాల్గొన్నారు. సంకటహార చతుర్థి వ్రతం పురస్కరించుకొని కాణిపాకం దేవస్థానంలో సిద్ధి, బుద్ధి సమేత శ్రీ విఘ్నేశ్వరుడు బంగారురథంపై ఆశీనులై మాఢవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామి, అమ్మవార్లు విహరిస్తున్న బంగారురథంను స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ గారు స్వయంగా లాగారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ ఈవో పెంచల కిషోర్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## కుప్పం నియోజకవర్గఏపీ డబ్ల్యు జే ఎఫ్ ఏకగ్రీవ ఎన్నిక



కుప్పం ఏప్రిల్ 16 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కుప్పం నియోజకవర్గ ఎన్నికలు బుధవారం జిల్లా రాష్ట్ర నాయకత్వ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్... ద్వారా ప్రతి విలేఖరికి సంక్షేమం కొరకు అన్ని విధాల యూనియన్ కృషి చేస్తుందని అదేవిధంగా ,,సేవ్ జర్నలిస్ట్, ప్రొటెక్ట్ జర్నలిస్ట్, అనే నినాదంతో పనిచేస్తుందని తెలిపారు అదే విధంగా ఈనెల 22వ తేదీ చిత్తూరు జిల్లాలో నాలుగవ మహాసభలు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని కావున ప్రతి ఒక్కరు పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారుకుప్పం నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసులు, అధ్యక్షునిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం ( ప్రజాశక్తి) వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, లెనిన్ ,గోపి సహాయ కార్యదర్శులుగా , శంకర్ మోహన్, రామచంద్ర, కలీం, కోశాధికారి గా శివ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రకాష్, జనరల్ సెక్రెటరీ సలీం భాష, ఏపీ బి జె ఏ ప్రెసిడెంట్ చెల్లా జయచంద్ర, రాష్ట్ర లీడర్ జయరాజ్, కార్యనిర్వాహక సభ్యులు మునిరాజు ,జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథ రెడ్డి, ఇదైతుల్లా, నరేంద్ర డిస్టిక్ ఆర్గనైజర్ సెక్రెటరీ, రవికుమార్ డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16,మనం న్యూస్. తనపై నమ్మకం తో నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే గా విజయం అందించారని వారి సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం పి ఆర్ గెస్ట్ హౌస్ లోనియోజకవర్గం ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులను ఆయన స్వీకరించారు. వినతులు స్వీకరించిన ఆయన అక్కడే ఉన్న ఆయ శాఖ ల అధికారులకు సమస్యలు పరిష్కారం కోసం ఆదేశించారు.

## లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ మరియు కే సి హాస్పిటల్ వారిచే వీల్ చైర్స్ వితరణ




కుప్పం ఏప్రిల్ 16 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సీకి సంబంధించిపుట్టుకతో అంగ వైకల్యం కలిగిన వెంకటేష్ మరియు అనారోగ్యం తో నడవలేని పరిస్థితిలోఉన్న వేణు కు ఆధునిక వీల్ చైర్స్ అందించడం జరిగిందని లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ చెప్పారు . అదేవిదంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమశేఖర్ మాట్లాడుతూ 18 వేల విలువగల వీల్ చైర్స్ వితరణగా ఇచ్చిన కే సి హాస్పిటల్ డా. మంజు , డా . బాలాజీ , డా. చైతన్య వారికీ లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం తరపున ధన్యవాదాలు తెలియచేసారు . ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం , వెంకటస్వామి , స్థానికులు నబి , బాబు %ద%:హరి పాల్గొన్నారు .

## శుద్ధ నీటి యంత్రాన్ని ప్రారంభించిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చల్లా బాబు.



చౌడేపల్లి ఏప్రిల్ 16 మనం న్యూస్:శక్తి క్షేత్రం బోయకొండలో భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో నిర్మించిన శుద్ధ నీటి యంత్రాన్ని పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి బాబు ప్రారంభించారు బుధవారం కొండపైగల రణభేరి గంగమ్మ ఆలయం వద్ద ఉన్న రాజగోపురం సమీపంలో విజయవాడకు చెందిన సోమినీ రెడ్డి రూ 6.50 లక్షలతో ఆలయానికి నిర్మించిన వాటర్ ప్లాంట్ ను చల్ల బాబు భక్తులకు అంకితం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి పతి రాజు ప్రదీప్ రాజు.మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.18,032.41 కోట్లతో నాబార్డు రుణప్రణాళిక ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్



డిజిటల్ బ్యాంకింగ్ పై అవగాహన కల్పించండి:జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్

తిరుపతి,ఏప్రిల్16,మనం న్యూస్:2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా నాబార్డు రుణప్రణాళిక రూ. 18,032.41 కోట్లతో రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుదవారం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు నాబార్డు రూపొందించిన రుణప్రణాళికను ఆవిష్కరించారు.

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రణాళిక జిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పాటు ను అందించాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు విస్తృతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డిజిటల్ లావాదేవీల్లో పిన్, పాస్ వర్డ్, సీవీవీల గోప్యత పాటించాలన్నారు. బ్యాంకింగ్ యాప్ లు, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంక్ , డిజిటల్ సేవలపై అన్నీ బ్యాంకుల ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.